RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 91 పేజీలు: 08 సోమవారం15 సెప్టెంబర్2025

# నేపాల్ తొలి మహిళా ప్రధానిగా సుశీల కర్కి


ప్రజా గొంతుక డెస్క్ నేపాల్ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించిన సుశీల కర్కి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.నాకు, నా టీమ్‌కు పదవులపై ఆశలేదు. అధికారం అనుభవించాలనే ఉద్దేశం అంతకన్నా లేదు. మేము ఆరు నెలల కంటే ఎక్కువ సమయం పదవిలో ఉండము. ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన పార్లమెంట్‌కు అధికారాన్ని బదలాయిస్తాం. మరో విషయం మీ మద్దతు లేకుండా మేము ఎక్కువ రోజులు కొనసాగలేము. కేవలం 27 గంటల్లోనే నిరసనల కారణంగా దేశంలో విప్లవాత్మక మార్పు వచ్చింది. అల్లర్ల పేరుతో నిరసనకారులు పలు ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమే కాకుండా నిప్పు పెట్టారు. ఇదంతా పక్కా ప్లాన్ ప్రకారం.. ఒక కుట్రలో భాగంగా జరిగింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుంది' అని ప్రధాని సుశీల తెలిపారు.





## అవినీతి పాలనని కూటమి అంతం చేసింది

ప్రజా గొంతుక డెస్క్ వైసిపి హయాంలో అవినీతి రాజ్యమేలిందని కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు.బీజేపీ సారథ్యం యాత్ర విజయవంతంగా సాగిందని ఉద్ఘాటించారు. వైసీపీ అవినీతి పాలనకు కూటమి చరమగీతం పాడిందని చెప్పుకొచ్చారు. ఎన్డీయే పాలనలో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని నొక్కిచెప్పారు. 2014కు ముందు దేశంలో అసమర్థ, వారసత్వ ప్రభుత్వాలు ఉండేవని విమర్శించారు. 2014 తర్వాత దేశంలో వచ్చిన మార్పులను ప్రజలు గమనించాలని జేపీ నడ్డా సూచించారు.



## అస్సాంలో భూకంపం

### బెంగాల్, భూటాన్‌లో కంపించిన భూమి..

ప్రజా గొంతుక డెస్క్ అస్సాం గౌహతిలో 5.8 తీవ్రతతో భూకంపం సంభవించింది, దీని ప్రకంపనలు ఉత్తర బెంగాల్, పొరుగున ఉన్న భూటాన్ వరకు కూడా సంభవించాయి. సెప్టెంబర్ 2న అస్సాంలోని సోనిత్‌పూర్‌లో 3.5 తీవ్రతతో భూకంపం సంభవించిన కొన్ని రోజుల తర్వాత ఈ భూకంపం సంభవించింది.

## యూరియా కోసం క్యూ లైన్ లో మాజీ మంత్రి

ప్రజా గొంతుక డెస్క్ యూరియా కోసం ఓ మాజీ మంత్రి గంటల తరబడి క్యూలో నిలబడిన అంశం వైరల్ అవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో యూరియా కొరత పైన రేవంత్ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. గతం లో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరత ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని.. అవగాహన లేని నిర్ణయాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తోంది. తాజాగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ యూరియా కోసం క్యూ లైన్లో నిలబడ్డారు. చాలా సేపు నిలబడిన తరువాత ఒక యూరియా బస్తా దక్కింది.



## ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి



ప్రజా గొంతుక డెస్క్ గ్రేటర్నగరంలో బస్తీల అభివృద్ధి ఇంకా జరగాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి పేర్కొన్నారు. నగరంలో వచ్చే రెవెన్యూ దృష్టిలో పెట్టుకొని నగరానికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఇదే బస్తీలను రేవంత్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు



## కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తాజాగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ నుంచి ఇంకా నోటీసులు రాలేదు. స్పీకర్ నుంచి నోటీసులు వచ్చిన ఎమ్మెల్యేలు దానికి తగ్గట్టు సమాధానం ఇస్తున్నారు. నాకు నోటీసులు వచ్చాక లీగల్ ఒపీనియన్ తీసుకొని సమాధానం ఇస్తాను. ప్రస్తుతానికి తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను అని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా.. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దానం నాగేందర్ పేరు ప్రముఖంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ గుర్తు మీద లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయడంతో దానంపై వేటు పడటం ఖాయమన్న టాక్ బలంగా వినిపిస్తోంది



## అభివృద్ధి చేస్తున్నాం గెలిపించండి

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ విశ్వ నగరం అజెండాగా అభివృద్రి చేయాలనే పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో ప్రతి డివిజన్ లో సీసీ రోడ్లు ,పార్క్ లు తాగునీటి సరఫరా డ్రైనేజ్ వ్యవస్థ శానిటేషన్ తో క్లీన్ అండ్ గ్రీన్ గా కాలనీలు ఉంచి ,పరిశుభ్రత పాటిస్తూ మెరుగైన జీవన ప్రమాణాలు పెంచేలా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.హైదరాబాద్ నగర అబివృద్ధి కొనసాగేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం15 సెప్టెంబర్2025

## తోమాలపల్లిలో బీసీ కమ్యూనిటీహాల్ ముందల పైపులైన్ లీకేజీ అయ్యి వారం రోజులు అవుతుంది గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.

ప్రజా గొంతుక పెబ్బేరు: పెబ్బేరు మండలం తోమానపల్లి గ్రామం లో బీసీ కమ్యూనిటీహాల్ ముందల పైపులైన్ లీకేజీ అయ్యి వారం రోజులుగా అవుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. లీకేజీల వల్ల మట్టి పైపుల్లోకి చేరి నీరు కలుషితమై కోళ్ళయి ల ద్వారా వస్తుంది. ఆ నీరును త్రాగుతే



గ్రామంలోని ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంది. అట్లాగే వీధుల్లోని స్తంభాలకు లైట్ బల్బులు పోయి నెలరోజులు అవుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. అందుకు పై అధికారులకు తెలియజేస్తున్నాం.

## కొంపల్లి ఐఎంఏ ఆధ్వర్యంలో డా. ఎం. రాజీవ్ కి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- కొంపల్లి ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) బ్రాంచ్ ఆధ్వర్యంలో పల్మనాలజీ నిపుణుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆరోగ్య, వైద్య విభాగ రాష్ట్ర చైర్మన్ డా.ఎం.రాజీవ్ కి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రాజీవ్ మాట్లాడుతూ "వైద్య రంగం నాకు పేరు, గౌరవం, సౌకర్యం ఇచ్చింది. కానీ నా మనసు ఎప్పుడూ ప్రజల కష్టాలపై నిలిచింది. అందుకే సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలి, సమాజ మార్పు కోసం రాజకీయ రంగంలోకి అడుగుపెట్టాను. ప్రతీ ఒక్కరు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదు. కానీ ప్రతి వైద్యుడు, ప్రతి చదువుకున్నవాడు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి. మంచి నాయకులను ఎంచుకోవాలి, సమాజానికి మేలు చేసే వారిని ప్రోత్సహించాలి. ఎందుకంటే ఆసుపత్రులకు బడ్జెట్ కేటాయింపు, సిబ్బంది నియామకాలు, పేదలకు ఉచిత ఔషధాలు ఇవన్నీ రాజకీయ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటాయి. కాబట్టి వైద్యులు, యువత, మేధావులు అందరూ చైతన్యవంతమైన పౌరులుగా



ముందుకు రావాలి, సమాజ సమస్యలపై స్పందించాలి" అని పిలుపునిచ్చారు. అలాగే ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ "చదువుకున్న గ్రామీణ యువ నాయకులు సమాజానికి అవసరమని నన్ను గుర్తించి ఈ బాధ్యత ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకి, పీసీసీ అధ్యక్షులు బి. మహేశ్ కుమార్ గౌడ్ కి, నన్ను మార్గనిర్దేశనం చేస్తూ ప్రోత్సహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డామోదర్ రాజనర్సింహకి నా హృదయపూర్వక ధన్యవాదాలు. వైద్య ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే అనేక పోస్టులు భర్తీ చేయడం వారి నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు. అదే విధంగా "ఒక యువ డాక్టర్ అయిన నన్ను ఈ విధంగా గౌరవించినందుకు కొంపల్లి ఐఎంఏ బ్రాంచ్ వైద్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. వైద్యులు కేవలం ప్రాణాలను కాపాడేవారు మాత్రమే కాదు, సమాజానికి మార్గదర్శకులు కూడా కావాలి. నేను ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్యంకోసం, వైద్యుల గౌరవంకోసం మీతో కలిసి నిలబడతాను" అని హామీ ఇచ్చారు. డా. రాజీవ్ సేవా భావాన్ని కొనియాడుతూ ఐఎంఏ బ్రాంచ్ అధ్యక్షులు డా. బి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ "యువ వైద్యుడిగా అద్భుతమైన వైద్య సేవలందించడమే కాకుండా, సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలి చిన్న వయసులోనే రాజకీయ రంగంలోకి అడుగుపెట్టడం డా. రాజీవ్ దృక్పథానికి నిదర్శనం. ఆయన వంటి యువత వైద్య సమాజానికి, సమాజానికి అండగా నిలుస్తారని మేము నమ్ముతున్నాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐఎంఏ బ్రాంచ్ అధ్యక్షులు డా. బి. వెంకటేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులు, సుమారు 500 మంది వైద్యులు పాల్గొని డా. రాజీవ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి ఐఎంఏ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల మూత్రాలకు వాడిని నీరు రోడ్డుపైనే

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 14 / కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రాంతంలో ఉన్న రుద్రంపూర్ సింగరేణి కాలనీ, బ్యాంక్ లైన్‌లోని %చీజ% క్వార్టర్స్ ముందు ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు పొంచి ఉంది. అధికారులు నివాసం ఉండే ఈ ప్రాంతంలోనే,



కాలనీవాసులు మలమూత్రాలకు వాడిన నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్వాసనతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ పరిస్థితి సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనతో కూడిన కాలుష్యం క్వార్టర్స్ 28 ముందు పేరుకుపోయిన మురుగునీరు చిన్నపాటి కాలువలుగా మారి రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ నీరు అనేక రోజులుగా పేరుకుపోవడం వల్ల తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోంది. ఈ ప్రాంతం గుండా రాకపోకలు సాగించే ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఈ దుర్గంధాన్ని భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది కేవలం అసౌకర్యం మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారింది. దోమలు, ఈగలు వృద్ధి చెందడానికి ఈ మురుగునీరు అనువైన ప్రదేశంగా మారి, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయపడుతున్నారు. విచిత్రం ఏమిటంటే, ఈ సమస్య ఉన్న ప్రాంతం సింగరేణి ఉన్నతాధికారులు నివసించే క్వార్టర్స్ సమీపంలోనే ఉంది. అయినప్పటికీ, దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నామని చెప్పే సింగరేణి సంస్థ, తమ సొంత ఉద్యోగులు నివసించే ప్రాంతంలోనే పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించకపోవడంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తిఈ సమస్యపై ప్రజలు సింగరేణి ఉన్నతాధికారులను తక్షణమే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మురుగునీటిని తొలగించి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అన్నదాతల యూరియా అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం.

గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజం.. ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి రిపోర్టర్/నూక రాందాసు తెలంగాణా రాష్ట్రంలో యూరియాకోసం రైతులు పడుతున్న అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే



రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉందని, అయినా యూరియా కొరత ఏర్పడటం సందేహాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు వ్యాపారులతో కుమ్మక్కై యూరియాను బ్లాక్ మార్కెటుకు తరలించారని ఆరోపించారు. రాష్ట్రానికి సరిపడా నిల్వలు పంపించినారని ముఖ్యమంత్రి తెలుపగా, మంత్రులు మాత్రం ఆ నెపాన్ని కేంద్రంపై రుద్దే విఫల ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షా 85వేల మెట్రిక్ టన్నుల డిఏపి, 7లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ఎన్పికెఎస్, 42వేల మెట్రిక్ టన్నుల ఎన్ఎస్పి సకాలంలో రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం సరఫరా చేసిందని సురేష్ రెడ్డి లెక్కలు బహిర్గతం చేశారు. రైతులకు యూరియా సరిగ్గా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలు, 420హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి తనకు ఆప్తుడని పదేపదే ప్రకటించే ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గంలో రైతులకు ఏం సమాదానం చెబుతారని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు తగిన గుణపాటం చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు వైభవంగా ఎన్టీఆర్ స్మృతివనం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు అమరావతి:: తెలుగువారి ఆత్మగౌరవం– ఆత్మవిశ్వాసం కలగలిపి తెలుగు వైభవంగా అమరావతిలో నిర్మించే ఎన్టీఆర్ స్మృతివనం ప్రాజెక్టును చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, భాష, సాహిత్యం, కళలు, ప్రాచీన చరిత్ర తదితర అంశాలకు పెద్దపీట వేస్తూ దీనిని చేపట్టాలని సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై సీఎం సమీక్షించారు. అమరావతిలోని నీరుకొండ వద్ద చేపట్టనున్న ఈ ప్రాజెక్టులోని అంశాలను అధికారులు సీఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రాచీన తెలుగు చరిత్రతో పాటు ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన అల్లూరి, పొట్టిశ్రీరాములు లాంటి విశిష్ట వ్యక్తుల విగ్రహాలు, సంస్కృతీ సంప్రదాయాలు, భాష, లిపికి చెందిన వివరాలను కూడా తెలియచెప్పేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలుగు ప్రజల ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిని కూడా ప్రతిబింబించేలా ప్రాజెక్టు చేపట్టాలన్నారు. 182 మీటర్ల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహ స్మృతి వనం ప్రాజెక్టుకు అనుబంధంగా నీరుకొండ రిజర్వాయర్ ను తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేకించి పర్యాటకులు పెద్ద ఎత్తున సందర్శించేందుకు అనువుగా ఆకర్షణల్ని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గుజరాత్ లో నిర్మించిన స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాజెక్టును కూడా పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై చేపట్టనున్న ఐకానిక్ వంతెన డిజైన్లను కూడా సీఎం పరిశీలించారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంతకముందు ఎన్టీఆర్ విగ్రహ నమూనాలను పరిశీలించారు.

## నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, కార్యవర్గసభ్యుడు,డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మ్యాదరి అశోక్, న్యాయవాది, బి జే పి జిల్లా ఉపాధ్యక్షులు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా నల్ల శ్యామ్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథి అశోక్ మాట్లాడుతూ ప్రాచీన భారత దేశంలో స్త్రీలకు గౌరవం, మర్యాద,





అధికారం అనే అంశాల పట్ల విమర్శలు ఉండేవి. అంబేద్కర్ గారు గత చరిత్రను గమనించి భవిష్యత్తు భారతంలో మహిళలు గౌరవించబడాలని అన్ని రంగాల్లో భాగస్వామ్యం కల్పించాలని రాజ్యాంగంలో పొందుపరిచి చట్టం ద్వారా రక్షణలు రూపొందించుటకు దారి చూపారు. అలా దేశ ప్రథమ పౌరులు శ్రీమతి. ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా ఉన్నారు. దేశ రాజధాని ముఖ్యమంత్రి ఒక మహిళా,దేశ ఆర్థిక మంత్రివర్యులు ఒక స్త్రీ ఉన్నారంటే అంబేద్కర్ గారి దార్శణికత ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అన్ని వర్గాలు ఎదగాలని వారి సిద్ధంతం అని తెలిపారు ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ గారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్థాపర్, కాయితి శ్రీనివాస్,కూర్మాచలం ఉమామహేష్ న్యాయవాది, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, రాగం రమేష్ నేటికేసరి జిల్లా స్థాపర్,బాసమల్ల చంద్రశేఖర్, పల్లె రవి, దాసండ్ల కమలాకర్, సంకె మహేష్, చెనల్ల సుమన్,నల్ల సురేష్,బెత్తపు శ్రీనివాస్, మ్యాకల పరమేశ్వర్, కోడిపల్లి విష్ణువర్ధన్,దాసరి లచ్చయ్య,కండ్లే పెద్దలక్ష్మణ్, పల్లె జలందర్,కొక్కు గంగాధర్ బిజెపి పట్టణ అధ్యక్షులు, ఆముద రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి, ముద్దమళ్ళ గంగాధర్, ఇట్యాల రాము పట్టణ ఉపాధ్యక్షులు, మర్రిపల్లి సాగర్ కోశాధికారి, గాదాసు రాజేందర్ ఉపాధ్యక్షులు, ముద్దం గంగారెడ్డి కార్యదర్శి, గద్దల లక్ష్మి కార్యదర్శి, కడార్ల లావణ్య,ముద్దమళ్ళ ప్రభాకర్,తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కాలనీ కి త్వరలో ప్రధాన రహదారి: నెమలి అనిల్ కుమార్.

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్, మల్లాపూర్మల్లాపూర్ డివిజన్ లోని అన్నపూర్ణ ఈస్ట్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించి కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రైయిన్ పనులను పరిశీలించారు,ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నెమలి అనిల్ కలిసి చట్నీ బౌల్ హొటల్ పక్కన మెయిన్ రోడ్ నుండి స్ట్రీట్ నెంబర్:6 మీదుగా తమ కాలనీకి అప్రోచ్ రోడ్డును మంజూరు చేపించాల్సిందిగా కాలనీ వాళ్లు కోరడం జరిగిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో అతిత్వరలో అప్రోచ్ రోడ్డును అధికారులతో మాట్లాడి మంజూరు చేపించే విధంగా కృషి చేస్తామని నెమలి





అనిల్ కుమార్ బరోసా ఇవ్వడం జరిగింది కాలనీవాసులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాంద్ర శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి ఎస్ ఎన్ చౌదరి,అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటర్ల శేఖర్ బాబు,భాను చందర్ రెడ్డి, ఎండి నధీమ్,విలయత్ ఖాన్,లక్ష్మీపతి,ప్రదీప్,రఘు,ప్రసాద్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

సోమవారం15 సెప్టెంబర్2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భూపాలపల్లి జిల్లా మాదిగ శక్తి అధ్యక్షుడిగా పులిగంటి మల్లేష్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం చిన్న తూండ్ల గ్రామానికి చెందిన పులిగంటి మల్లేష్ ను మాదిగ శక్తి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు



బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని మల్లేష్ కు అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ మాదిగలు ఆర్థిక,రాజకీయ,సామాజిక,విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడానికి మాదిగ శక్తి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మన్యవార్ కాన్షీరాంల ఆశయాల సాధనకు మాదిగ శక్తి నిరంతరం కృషి చేయాలని మల్లేష్ కు సూచించారు.తనపై నమ్మకంతో నియామకం చేసిన సురేందర్ సన్నీ కి,తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి రవికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

# శంషాబాద్ పెద్ద గోల్కొండలో కొత్త పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజలకు మరింత సౌకర్యం %-% ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గ్రామాభివృద్దే మా లక్ష్యం %-% ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజా గొంతుక. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన హెచ్‌పి పెట్రోల్ బంకు ఆదివారం (సెప్టెంబర్ 14, 2025) ఘనంగా ప్రారంభమైంది. నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ ఆధ్వర్యంలో, సైదాబాద్ నివాసి కుమార్ చారి యాజమాన్యంలో ఈ పెట్రోల్ బంకు నిర్మితమైంది. రాజేంద్రనగర్




నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, సీనియర్ నాయకుడు కే చంద్ర రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి బంకును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "పెద్ద గోల్కొండ గ్రామానికి ఈ పెట్రోల్ బంకు అందుబాటులోకి రావడం సంతోషకరం. ఇది స్థానికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల వరకు అభివృద్ధి పనులు చేరేలా కృషి చేస్తాం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటాం," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో నార్సింగ్ ఏఎంసీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మున్సిపల్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నీరటి రాజు ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీనివాస్, చిన్న గోల్కొండ ప్యాక్స్ చైర్మన్ బొమ్మదవనాకర్, చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, సరికొండ వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు వట్టెల సతీష్ యాదవ్, జగన్, వెంకటేష్, రవి, మాజీ ఎంపిటిసి గుడాల కృష్ణయ్య, కోటేశ్వర్, రేణుక ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ రామ్ నాథ్ ముదిరాజు, విట్టల్ నాథ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పెద్ద గోల్కొండ గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సారాంశం:పెద్ద గోల్కొండలో నూతన హెచ్‌పి పెట్రోల్ బంకు ప్రారంభం స్థానికులకు సౌకర్యవంతమైన సేవలను అందించనుంది. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గ్రామీణ అభివృద్ధికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన దర్శి వెంకటేశ్వర్లు ( రైల్వే) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈరోజు వారి దశదిన



కార్యక్రమాన్ని వారి కుమారులు దర్శి శ్రీనివాస్ దర్శి వాసు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి బండి వెంకటేశ్వర్లు మట్ట గోవింద్ మూడ్ జాంబు బంగి నాయక్ బద్రు నాయక్ లాలు నాయక్ మోదుగు సంపత్ దర్శి తిరుపతిరావు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్-అదాలత్ లో మెదక్ జిల్లాలో 2446 కేసుల రాజీ - జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది సెప్టెంబర్ 14) జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా, మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రాజీ పడదగిన కేసులను సవ్యంగా పరిష్కరించడం జరిగింది. ఐ.పి.సి %ఽ% బి ఎన్ ఎస్ కేసులు %- 482%సైబర్ క్రైమ్ - 106% ఈ-పెట్టి %- 193డి.డి %ఽ వీఎ% యాక్ట్ %- 1665మొత్తం = 2446 కేసులుఈ కేసుల్లో ఇరు వర్గాలను రాజీ కుదిర్చి సమస్యలను సత్వర పరిష్కారం చేయడం జరిగింది. ముఖ్యంగా, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన



బాధితులకు న్యాయం చేయడం లోక్-అదాలత్ ప్రధాన ఫలితం. 106 సైబర్ క్రైమ్ కేసులలో రూ. 24,19,680/- మొత్తాన్ని తిరిగి సైబర్ బాధితుల ఖాతాల్లో జమ చేయడానికి సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆర్డర్ కాపీలు పంపించడం జరిగింది. బాధితులకు ఈ సహాయం ఒక పెద్ద ఉపశమనంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపిఎస్. మాట్లాడుతూ %- %లోక్-అదాలత్ అనేది క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే అద్భుత వేదిక. చిన్న గొడవలు, వివాదాలు కోర్టుల్లో సంవత్సరాల తరబడి నిలవకుండా, ఇరు వర్గాలు రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. రాజీ మార్గమే రాజమార్గం అనే భావన ప్రతి ఒక్కరికి ఉండాలి అని అన్నారు.జిల్లాలో జరిగిన ఈ లోక్-అదాలత్ లో కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్ ను మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.లోక్-అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి నెలకొల్పడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు.



# నెక్కొండ మున్సిపాలిటీ చేయాలని వినతి పత్రం అందించిన టిపిసిసి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ సారధ్యం లో హైదరాబాద్ లో ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డి ని కలిసి నెక్కొండ మున్సిపాలిటీ అయ్యే విదంగా కృషి చేయాలని మెమోరాండం అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి దీనికి వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి మున్సిపాలిటీ అయ్యే విదంగా చేస్తా అని సానుకూలంగా స్పందించాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ లావుడ్యా తిరుమల్, ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు

# 3 వ రోజుకు చేరిన సంక్షేమ శాఖ డైలీ వర్కర్ల నిరవధిక సమ్మె

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లను పర్మిట్ చేయాలి డైలీ వేజ్ వర్కర్ యూనియన్ జేఏసీగిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకై మధిర ఎస్టి గర్ల్స్ ఎస్టీ బాయ్స్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు నిరవాదిక సమ్మె ను నిర్వహించారు.ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లను పర్మినెంట్ చేయాలి టైం స్కేల్ పెంచాలి ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిటెడ్ ప్రకారం జీతాలు చెల్లించాలి మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలి పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు ఇవ్వాలి అని పలు డిమాండ్లతో కూడిన నిరావధిక సమ్మెను చేపట్టాం మా డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు హాస్టల్లో వంట బంద్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.పద్మఈ.శాంత, పి.మరియమ్మ ఆర్. గోపాలరావు ఇతరులు పాల్గొన్నారు.

# మోడీ మెప్పుకోసమే కేటీర్ ఆరాటం

రాహుల్ గాంధీ ని విమర్శిస్తే సహించం, హాఫీజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్. ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 14) ప్రధాని మోడీ మెప్పుకోసము, కాళేశ్వరం పై విచారణ ఆగేందుకే కేటీర్ గారు రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తున్నారనిహాఫిజ్ మొల్సాబ్ అన్నారు, కేటీర్ కు రాహుల్ గాంధీ గారిని విమర్శించే స్థాయి కూడా కాదన్నారు, బీజేపీ బిఆర్ఎస్ విలీనం లో భాగంగా గానే కాళేశ్వరం పై విచారణ ఆగింది అని అన్నారు, ఈ కేసు ను సిబిఐ కి అప్ప చెపితే 48గంటల్లో తెలుస్తామన్నా కేంద్ర మంత్రులు కిసనరెడ్డి, బండి సంజయ్ ఎందుకు మౌనంగా



ఉన్నారని ప్రశ్నించారు, తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదీర్షనరెడ్డి కి మద్దతు ఇవ్వని బి ఆర్ ఎస్ కు తెలంగాణ పదం పలికే అర్హత లేదన్నరు, భావ భారత ప్రధాని రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ ని విమర్శిస్తే సహించబోమని హాఫిజ్ మొల్సాబ్ హెచ్చరించారు.



# షిరిడీలో ఆధ్యాత్మిక ,స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ఎలిగేడు భక్తులు.

ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు నిరుపేదలకు నిత్యవసర సరుకులు యాచకులకు దుప్పట్ల పంపిణీ.ఎలిగేడు ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహారాష్ట్రలోని షిరిడీలో గత నాలుగు రోజుల నుంచి ఆధ్యాత్మికవేత్త శిరిడి సాయిబాబా భజన మండలి అధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్ రాణి ఆధ్వర్యంలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన భక్తులు పలు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని భజన,నిరుపేదలకు నిత్యవసరాలు సరుకులు యాచకుల దుప్పట్లు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి సెప్టెంబర్ మాసంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మాకు చాలా సంతోషంగా ఉందని సాయినాధుని ఆశీస్సులు ఎల్లప్పుడు మాకు ఉండాలని సాయినాధుని కోరుకున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కేశెట్టి లక్ష్మణ్ కుమార్, కట్కూరు చంద్రశేఖర్ ,జవ్వాజి వెంకన్న, జయశ్రీ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

# సిరిపురం జనం తరఫున ఒక చిన్న అభ్యర్థన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం పరిధిలో గల మా సిరిపురం లో చెత్త సేకరణ ట్రాక్టర్ అంటే ఒకప్పుడు "సెలబ్రిటీ". రెండు రోజులకోసారి వచ్చి హీరోలా చెత్త సేకరించి వెళ్లేది. కానీ ఇప్పుడు ఆ ట్రాక్టర్ ఎక్కడికో హైదరాబాదో అమెరికాకో వెళ్లిందో తెలీడం లేదు.గ్రామాల్లో అయితే సీను ఇలా ఉంది



ఇళ్ల ముందే చెత్త పర్వతాలు, దానికి తోడుగా దోమల సైన్యం.రాత్రిళ్లు వెలుతురులో తేనేటీగల్లా ఎగిరిపడతాయేమోనని లైట్ వేసుకోడానికి కూడా భయమేస్తోంది.మేమేమో "స్వచ్ఛ సిరిపురం" అని గర్వపడాలి గానీ "చెత్త సిటీ" అని ట్రొల్స్ వేసుకునే పరిస్థితి వచ్చింది.ఇలాగే కొనసాగితే మా పిల్లలు ఆటల బదులు దోమల్ని తరుముకోవడమే గేమ్ అయిపోతుంది.వ్యాధుల వేవ్ మొదలయ్యే ముందు, ఆ చెత్త ట్రాక్టర్‌ని మళ్లీ మా విలేజ్‌లో రీ-ఎంట్రీ చేయించమని వినయపూర్వకంగా కోరుతున్నాం.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం15
సెప్టెంబర్2025

# రాష్ట్రం అగ్నిగుండమే ఫాతి, విద్యార్థి సంఘాల హెచ్చరిక



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 14 / కొత్తగూడెం : గత నాలుగేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8,600 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ఫాతి తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బకాయిలు విడుదల చేయకపోతే సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు దిగుతామని, దీంతో రాష్ట్రంలోని బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలు పూర్తిగా మూతపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ విషయమై శుక్రవారం నాడు ఫాతి ప్రతినిధులు ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డికి నోటీసులు అందజేశారు.ప్రైవేట్ కళాశాలల బంద్‌కు విద్యార్థి సంఘాల మద్దతుఫాతి చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లాలోని లౌకిక, ప్రజాస్వామిక విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. శనివారం నాడు జరిగిన సమావేశంలో ప్రియదర్శిని విద్యాసంస్థల డైరెక్టర్ చలపతిరావు, అనుబోస్ విద్యాసంస్థల నుంచి వెంకన్న, అబ్దుల్ కలాం విద్యాసంస్థల నుంచి సైదయ్య, భద్రాచలం మారుతి బీఈడీ కళాశాల నుండి వెంకటరమణ, కెఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి హాతీరాం, నలంద విద్యాసంస్థల నుంచి సతీష్‌తో పాటు ప్రముఖ అడ్వకేట్ సాధిక్ పాషా పాల్గొన్నారు.ప్రభుత్వ వైఖరిపై విద్యార్థి సంఘాల ఆగ్రహంఈ సమావేశంలో విద్యార్థి సంఘాలైన పీడీఎస్‌యూ, డీఎస్ఎఫ్ఐ, బీఆర్ఎస్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, టీపీఎఫ్ నాయకులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు. నాలుగేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడిందని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలు నిర్వహణ భారంగా మారిందని వారు పేర్కొన్నారు.హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ సంస్కరణలపై విమర్శలుబకాయిలు విడుదల చేయమని అడిగితే, ప్రభుత్వం హాజరులో 75% నిబంధన, ఫేషియల్ రికగ్నిషన్ వంటి కొత్త సంస్కరణలను తెరపైకి తీసుకువస్తోందని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. ఈ సంస్కరణలు పథకాన్ని నీరుగార్చేందుకేనని, వీటిని తాము ఏమాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 3 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ఇంటర్మీడియట్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా రీయింబర్స్‌మెంట్ రాక తమ సొంత డబ్బుతో చదువుకుంటున్నారని నాయకులు తెలిపారు. ఇది ప్రభుత్వానికి అవమానకరమని అన్నారు. తక్షణమే బకాయిలు చెల్లించకపోతే, తెలంగాణ ఉద్యమ తరహాలో ప్రజలను, విద్యార్థులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని, ప్రభుత్వాన్ని గద్దె దింపేంత వరకూ పోరాడుతామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ పెగడపల్లి మండలం లో మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ ఆదేశాల మేరకు వెంగాళాయిపేట గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు లోక.మల్లారెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాబోయే స్థానిక యం పి టి సి జెడ్ పీ టీ సీ గ్రామాలలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడానికి మరియు బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత%శీ% చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మన గ్రామం కోసం ఇచ్చిన నిధులనుస్వచ్ఛభారత్ లో భాగంగా పల్లెనిద్ర చేసుకుంటూ మరుగుదొడ్లు లేని,ప్రతి కుటుంబానికి మరుగుదొడ్లు నిర్మించిన ఘనత మన ఈశ్వర్ అన్నది.గ్రామానికి దాదాపుగా వీధి,వీధికి సిసి రోడ్లు,డ్రైనేజీలు. రైతు వేదిక,స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డ్ నిర్మాణం.సంఘ భవనాలకు నిధులకు కృషి శివాంజనేయ గుడి అభివృద్ధికి సహకారం. వాటర్ ట్యాంకు, స్కూల్ అభివృద్ధికి కృషి,15 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగింది.చెరువు పూడిక,గ్రామంలో బోర్లు వేపించడం జరిగింది. ఇంకా పలు అభివృద్ధి పనులు మరియు గ్రామ అభివృద్ధికి దాదాపుగా 4కోట్ల నిధులు మంజూరుకు కృషి చేయడం జరిగింది.బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు కే.సీ.ఆర్ గారి పాలనలో 24 గంటల వ్యవసాయ కరెంట్రైతుబంధు రైతు బీమా కెసిఆర్ కిట్టు దళిత బంధు చెక్ డ్యాములు పల్లె ప్రకృతి వనాలు స్మశాన వాటికలు సీసీ రోడ్లు,డ్రైనేజీలుతాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించిన ప్రభుత్వం. రైతులను రాజును చేసిన ప్రభుత్వం.కాని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పడం.కరెంట్ ఎప్పుడు పోతుందో తెలీదు.ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయి.రైతులకు ఎన్నో ఇబ్బందులు. 2 ఏళ్లలో అభివృద్ధి ఒక్క అడుగూ ముందుకెళ్లలేదు.దళితులకు 12 లక్షల దళిత బంధు లేదు. మహిళలకు 2500 లేవు. విద్యార్థి పిల్లలకు స్కూటీలు లేవు. గ్యాస్ సబ్సిడీ పడతలేదు.రైతులకు రైతుబంధు లేదు. రైతులకు రైతు బీమా లేదు. వృద్ధులకు 4000 పెన్షన్ లేదు.వికలాంగులకు 6000 పెన్షన్స్ లేదు.బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని మాయమాటలు చెబుతూ కాలక్షేపం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.యూరియా కోసం రైతులు రోడ్డెక్కి పరిస్థితి తీసుకొచ్చిన ప్రభుత్వం.వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రజానీకం రానున్న రోజులలో ప్రభుత్వానికి సరైన రీతిలో వారి ఓట్లతో సమాధానం చెప్తారని తెలియజేయడం జరిగింది గ్రామంలో ఉన్న చిన్న విభేదాలు తప్పకుండా పరిష్కరిస్తామని మీరు బి.ఆర్.ఎస్ పార్టీ జెండా కోసం పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నం తిరుపతి,ఆత్మకూరు చందు,మధుకర్,గురజాల శ్రీనివాస్,సాగి సత్యనారాయణ రావు,తోట మల్లేశం,రవి,ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, తిరుమనేని నరసింహారెడ్డి,ఉమ్మెత్తుల భాస్కర్ రెడ్డి,ఉప్పులంచ లక్ష్మణ్,మడిగల తిరుపతి, కాసెట్టి వీరేశం,బొడ్డు శంకర్, తిరుపతి నాయక్,రాచకొండ ఆనంద్,నాగుల రాజశేఖర్ గౌడ్,విజయ్ యాదవ్,అరుణ్,గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆదర్శంగా సనాతన ధర్మం



సనాతన ధర్మ పరిరక్షణ అలయెన్స్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 14) సూర్యాపేట: ప్రపంచ దేశాలకు ఆదర్శంగా సనాతన ధర్మం నిలుస్తోందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్లో సనాతన ధర్మ పరిరక్షణ ఆలయన్స్ కమిటీ ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ ఆధ్యాత్మిక సంఘాల ఐక్యత, స్వామీజీలు పీఠాధిపతులు గురూజీలతో సనాతన ధర్మంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో ఏళ్లుగా సనాతన ధర్మం విరాజిల్లుతుందని కొనియాడారు. దేశ నలుమూల నుంచి వచ్చిన వివిధ స్వామీజీలు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాషాయానికి విలువ పెరుగుతోందని కొనియాడారు. మహా కుంభమేళాలో 15 కోట్ల మంది హిందువులు పాల్గొన్నారని కొనియాడారు. హిందువులలో ఉన్న అనైక్యత కారణంగా సనాతన ధర్మం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల్లో ఉన్న అంతర్ యుద్ధాన్ని వదులుకొని సనాతన ధర్మం కొరకు కృషి చేయాలన్నారు. హిందువుల ఏకైక ఆయుధం నాలుక అని, ఇతర మతస్తుల వల్ల జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ప్రతి హిందువు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ బీరెల్లి చంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు, సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ , మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ , మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, జాతీయ స్వామీజీ, పీఠాధిపతి సాధువుల అధ్యక్షులు అంబికేశ్వరానంద స్వామీజీ, కక్కిరేని చంద్రశేఖర్, రాచర్ల కమలాకర్, ఈగ దయాకర్, బ్రాహ్మణపల్లి మురళీధర్, నూకా వెంకటేశం గుప్తా, రాచర్ల వెంకటేశ్వరరావు, తోట శ్యాంప్రసాద్ ,పగిళ్ల సుమిలా చంద్రారెడ్డి, సలిగంటి వీరేంద్ర, చలమల్ల నరసింహ, శ్రీపాద లక్ష్మణ చారి బోనగిరి ఉష శ్యాం ప్రసాద్, బీరెల్లి కిరణ్ కుమార్ రెడ్డి, తాదూరి నరసింహ చారి గుమ్మడవెల్లి శ్యామ్, నమిలిపురి నరేందర్, రమణారెడ్డి, దాచేపల్లి శైలజ, సంధ్య, రాచర్ల లక్ష్మి, సువర్ణ , సునీత, లలిత, స్వామీజీలు శివ రుద్ర స్వామి, సోమేశ్వర స్వామి భువనేశ్వర్ అగోరి, రుద్ర శివ మౌన సరస్వతి స్వామి యోగా సాధకుల తో పాటు సుమారు 50 మంది స్వామీజీలు, భక్తులు పాల్గొన్నారు..

## హీరో టు వీలర్ కొనే వారికి శ్రీ సంధ్య మోటార్స్ మధిర వారి బంపర్ ఆఫర్...




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుజి ఎస్ టీ సవరణ లో భాగంగా పలు టు వీలర్ ధరలు తగ్గనున్న విషయం తెలిసిందే.ఈ నెల 22 నుండి అమలు లోనికి రానున్నాయి.కానీ మధిర నందు గల శ్రీ సంధ్య మోటార్స్ హీరో షోరూం ముందే శుభవార్త చెప్పింది. ఇవాల్టి నుండే జి ఎస్ టీ బెనిఫిట్స్ హీరో టు వీలర్ వాహనాల పై అందుబాటులో ఉంటాయి అని తెలియ జేస్తున్నాము. రూ 7000/- నుండి 15000/- వరకు ఆదా చేసుకోవచ్చు కావున హీరో టు వీలర్ వినియోగ దారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని లబ్ధిపొందండి. అదేవిందగా ఫెస్టివల్ బెనిఫిట్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.మరిన్ని వివరాలకు స్థానిక హీరో షోరూం శ్రీసంధ్య మోటార్స్ ను సంప్రదించండి.మాసెల్ 9440336631.

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమం.



ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 14//హత్నూర మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ గ్రామంలో ఆదివారం ముస్లిం మైనారిటీ సోదరులు ఖిద్మాట్ ఏ కల్క్ అధ్వర్యంలో మిలాద్-ఉన్- నబీ పండుగను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వృద్ధులకు.వితంతులకు.ఖిద్మాట్ ఏ కల్క్ సంస్థ ఆధ్వర్యంలో పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ సతీష్.కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎమ్. ఏ.హకీమ్, బీఆర్ఎస్ మండల నాయకులు ఆమ్రాది జగదీష్. మాజీ వార్డ్ మెంబర్ గౌస్ పాషా. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా గంగా జమునా తహెజీబ్ లా కలిసి మెలిసి ఉండాలని అన్నారు.మహ్మద్ ప్రవక్త ఆయన చేసిన త్యాగాలు,సేవల గురించి ప్రజలకువివరించారు. ప్రతీ ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రహీం.నసీర్ పాషా. హాశం అలీ.. రఫీ ఉద్దీన్‌ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ కళ్యాణ రామ చంద్ర స్వామి దేవాలయం నందు దేవీ నవ నవరాత్రు ఉత్సవాల్లో భాగంగా నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో నవదుర్గ సేవాసమితి యూత్ సభ్యులు కరపత్ర ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానంప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 14) సూర్యాపేట:మాజీ మంత్రి సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గొప్ప పండుగని ప్రజలందరూ కూడా ఎంతో సంతోషంగా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో దామన్న పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాం రెడ్డి దామోదర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన కొండంత అండగా నిలిచారని, తన సుదీర్ఘ రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీలోనే ఆయన గడిపి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, కుంభం రాజేందర్, సాజిద్ , ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పార్టీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం...

బిజెపి రాష్ట్ర కార్యదర్శి దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్న పరిణిత ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 14)





రాష్ట్రంలో బిజెపి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత సోమశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన అనంతరం మొట్టమొదటిసారిగా ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకుని, మో చెల్లించుకున్నారు. అనంతరం తమ సొంత గ్రామమైన కొత్తపల్లి కి వచ్చాను. ఆమె రాకను పురస్కరించుకొని భారీ ఎత్తున కార్యకర్తలు కొత్తపల్లి చేరుకొని ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా కరణం పరిణిత సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని సమస్తాగతంగా అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు, రాబోయే ఎన్నికల్లో జెడ్ పి టి సి ఎంపీటీసీ ఎంపీపీ సర్పంచ్ స్థానాల్లో అత్యధికంగా గెలుచుకోవడమే లక్ష్యంగా తాము పని చేస్తామన్నారు. బిజెపి ఎవరికి భయపడదని ఆమె పేర్కొన్నారు. పహిల్గా దాడికి పాల్పడ్డ వారిని మోడీ అంతు చూసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత పై పెద్ద ఎత్తున సునా?లు వేయడానికి గుర్తు చేశారు, అయినా మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను సైతం పట్టించుకోకుండా రష్యా వద్ద ఆయిల్ కొనుగోలు చేసిన విషయాన్ని ఆమె ప్రశంసించారు, ఏది ఏమైనా భారత్ ఎవరికి లొంగబోదని మోడీ ప్రపంచానికి చాలు చెప్పారని ఆమె పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఎదుటివారిని తిట్టగానే లీడర్గా అయినట్లు కొంతమంది విహరిస్తుంటారని, అలా కాకుండా సమ సమాజ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే లీడర్ గా గుర్తింపు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కరణం సోమశేఖర రావు, బైండ్ల సత్యనారాయణ, సంతోష్ చారి, బికొండ రాములు, కరణం సాయినాథ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 15 తారీకు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి బెజ్జంకి సతీష్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,ఈరోజు జగిత్యాల జిల్లా మల్యాల మండల్ ముత్యంపేట్ బ్లాక్ ఏరియా ఎమ్మార్పీఎస్ విహెచ్ వికలాంగుల, బీడీ కార్మికుల మండల్ కో కన్వీనర్ గుడిసె రవి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సమావేశ ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి ఈనెల 15వ తేదీన మల్యాల్ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించాలని తెలియ చేశారు అదేవిధంగా మల్యాల మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు విత్తంతులు బీడీ గీత నేత నూతన పెన్షన్ దరులందరూ పెద్ద ఎత్తున ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారుఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి సిద్దెంకి లింగన్న మరియు కుల పెద్దలు మరియు వృద్ధులు వితంతుల వికలాంగులు బీడీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు







# బిజెపి సేవా పక్షం కార్యాశాల ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండలంలో సేవా పక్షం కార్యశాల ఏర్పాటు చేయడమైనది. సెప్టెంబర్ 17 భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 సేవాపక్షం కార్లక్రమాలు17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం గ్రామ గ్రామాన నిర్వహించడం ఈ ముఖ్య ఉదేశం. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా తాటిపాముల శివకృష్ణ గౌడ్ జిల్లా కార్యదర్శి ఉడుగు యాదయ్య గౌడ్ సేవా పక్షం కార్యక్రమం కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, చింకని మల్లేశం యాదవ్, పొత్తబతిని బాలరత్నం పర్నే శ్రీనివాసరెడ్డి పులిగిళ్ళ శ్రీనివాసాచారి దిండు భాస్కర్ గౌడ్ పబ్బతి శేఖర్ గౌడ్ యాస అశోక్ రెడ్డి అల్మాస్పేట గౌతమ్ తోకల మహేందర్ రెడ్డి మోరే నాగేష్ బత్తుల మహేష్ , దెండే అడవయ్యా,బోరంగడ్డ నరేందర్ రెడ్డి మెలిగే వెంకటేశం మందుల బీరప్ప గుర్రం రవీందర్ కంచర్ల వెంకట్ రెడ్డి కనకా చారి తదితరులు పాల్గొన్నారు.



## లింగోజిగూడెం గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులుగా

# పోలేపల్లి వెంకటేష్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లింగోజిగూడెం గ్రామంలో కుమ్మరి సంఘం నూతన కమిటీని ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా పోలేపల్లి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని మండల కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, కో-కన్వీనర్ తాడూరి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు తీగుళ్ల నరసింహ, చిలువేరు నరేష్, పోలేపల్లి ముత్యాలు సమక్షంలో ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి లింగస్వామి, ఉపాధ్యక్షులు పోలేపల్లి భాస్కర్ కార్యదర్శి పోలేపల్లి ముత్తయ్య, సలహాదారులు పోలేపల్లి నరసింహ, కోశాధికారి పోలేపల్లి జంగయ్య , కార్యవర్గ సభ్యులు పోలేపల్లి శివకుమార్, ముత్తయ్య, శివశంకర్, యాదయ్య, యాదయ్య, యాదయ్య తదితరులు కమిటీ లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయి, రాములు, రంగయ్య,పెద్ద ముత్తయ్య, నరసింహ, యాదయ్య, భాస్కర్, వెంకటేశం, నరేష్, మహేష్, ప్రవీణ్, లచ్చయ్య, అంజయ్య, నవీన్, జంగయ్య, శివశంకర్, ఉషయ్య, శేఖర్, యాదయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర

అధ్యక్షుడిగా ఎన్నికైన కె. వెంకట నరసయ్య ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేశిడి వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతను గతంలో చౌటుప్పల్ సర్వేలు గురుకుల విద్యాలయాల్లో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యక్షుడిగా డి. సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కే. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా కె. రమాదేవి, కోశాధికారిగా వీ. తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎస్ వెంకటాచార్యులు, ఆర్. ఉపేందర్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా కే. రవిచందర్, తీరందాసు శ్యాంసుందర్ ఎన్నికైనట్టు ప్రకటించారు.







# నేడు వికలాంగుల మహేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి.. ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం సుబాన్ పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాది ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ రేపు జరిగే మహేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి అన్ని గ్రామాల నుంచి వృద్దులు వితంతువులు వికలాంగులను పెద్ద ఎత్తున తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000, ఇతర ఆసరా పెన్షన్లు 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000, వెంటనే ఇవ్వాలి ఆమె ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి లేకపోతే వృద్దులు వితంతువులు వికలాంగుల సత్త ఏందో త్వరలోనే చూపిస్తాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వర్కల్ కుమార్ ఎర్ర వెంకటయ్య వర్కర్ మస్తాన్ సిద్దాపురం కమలమ్మ వర్కల సుమతి, ఎర్ర సరోజ, సుభద్ర,ఎర్ర రజిని, ఎర్ర నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు

# కాన్షీరామ్ రాజకీయ నినాదమే తెలంగాణలో బలపడాలి

అణగారిన కులాల కోసం బీఎస్పీ పునరుత్తేజం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో..ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఇబ్రాం శేఖర్ గతంలో బహుజన్ సమాజ్ పార్టీ తరపున కార్పొరేటర్గా,డిప్యూటీ మేయర్గా గెలిచి,నేడు బహుజన్ సమాజ్ పార్టీ కొత్త తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మేము ఆనందంగా స్వాగతం పలుకుతున్నాము. ఈ సందర్భంగా ఇబ్రాం ను వారి నివాసం బాలాపూర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. తెలంగాణలో మాన్యశ్రీ కాన్షీరామ్ ఆలోచన విధానం ముందడుగు వేయాలని,అణగారిన కులాల అభ్యున్నతికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ,బీఎస్పీ నాయకులు ఎర్పుల అర్జున్,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఐ ఎం ఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మల్యాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక /మల్యాల సెప్టెంబర్ మల్యాల మండల కేంద్రంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు గ్రామంలోని 229 మంది ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు ఇందులో 192మంది పెద్దలు 37మంది పిల్లలు వైద్య సేవలను అందుకున్నారు. ఈ వైద్య శిబిరంలో డయాబెటిస్ మరియు బిపి పరీక్షలను నిర్వహించడం జరిగింది. చర్మవ్యాధులు, దంత సంబంధమైన వ్యాధులు, చెవి ముక్కు గొంతు వ్యాధులు నిర్ధారించి అవసరమైన చికిత్స చేయడం జరిగింది. అవసరమైన వారికి ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది . ఆ తర్వాత అవసరమైన మేరకు మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ నీలారాపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వడ్లూరి శ్రావణ్ కుమార్, డాక్టర్ ఇనుగుర్తి రాజశేఖర్, డాక్టర్ ఆగంతపు నరేష్, కంటి చూపు నిపుణుడు రామకృష్ణ , వైద్య సిబ్బంది మరియు గ్రామ యువత పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం15 సెప్టెంబర్2025

# మహేశ్వరం బిజెపి పార్టీ మండల కార్యశాల




సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు మండల స్థాయి కార్యక్రమాలు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా.. సెప్టెంబర్ 17 నుండి మండల స్థాయి కార్యక్రమాలకు పిలుపు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని దుబ్బచర్ల గ్రామంలో.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో... భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల కళాశాల... యాదేశ్ మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ పిలుపుమేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి మండలంలోని దుబ్బచర్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో.. మండల అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో ఒక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని బీజేపీ పిలుపునిచ్చారు. అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగయ్య యాదవ్ మాట్లాడుతూ %-%"హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించింది. ఈ చరిత్రను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు.అలాగే, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 75వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు.అదేవిధంగా, సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి ,సేవాపక్షం ఉస్తావాల జిల్లా కన్వీనర్ అనంతయ్య గౌడ్,మండల సేవాపక్షం కన్వీనర్ సిద్దోజు మాధవ చారి,కో కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ యాదవ్ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు ఆర్ దేశ్యనాయక్,మంత్రి ముత్యం,కాసాని వెంకటేష్ గౌడ్,మండల బీజేపీ సర్పంచులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆర్.యస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బిఆర్ యస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానెం రామకృష్ణ ఆధ్వర్యంలో 5 మండలాల అధ్యక్షు కార్యదర్శుల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఏప్పుడు స్థానిక ఎన్నికల వచ్చిన బిఆర్ యస్ పార్టీ జడ్పిటిసి లను ఎంపీటీసీ లను సర్పంచ్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు బిఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్దంగా ఉన్నారు.భద్రాచలం నియోజకవర్గంలో ఉప ఎన్నిక వచ్చిన ప్రజలందరు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుటకు సిద్ధంగా ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలన వలన బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎంఎల్ తెలం వెంకట్రావు పై ఉన్న వెతిరేకత వారు గెలిన తర్వాత ఈ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడేమే కాకుండా భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను పాడు చేయడం వల్ల వేల కొలది లారీలు నడవడం వలన బ్రిడ్జిలు కృంగి పోవడం వల్ల రైతులకు యూరియా సరఫరా చేయకపోవటవలన ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు గతంలో కెసిఆర్ పరిపాలనలో ఈ నియోజకవర్గంలో ప్రయాణికులకు ఇన్ని ఇబ్బందులు ఎప్పుడు లేవు ముందు చూపుతో రైతులకు యూరియా కొరత లేకుండా చేసారు 24 గంటలు కరెంటు నీళ్లు ఇచ్చి రైతు మనసులో నిలిచిపోయారు.ఇంటింటికీ కుళాయిలు పెట్టి మంచి నీళ్లు ఇచ్చి ప్రజల మనసులో నిలిచిపోయారు.అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య వాజేడ్ వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.







# మల్యాల మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక /మల్యాల సెప్టెంబర్ మల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఇందులో 29 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. మాజీ ఎంపీటీసీలు కొల్లూరు గంగాధర్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్లప్రసాద్. కెల్లేటి రమేష్. ఓకే రా మల్లేశం యాదవ్. కటకం లత. అవుదుర్తి రమ. సంకీర్త్ .మధు. ఆనందం. పిల్లి రాజశేఖర్. గౌతమ్. సోనాకుల శ్రీనివాస్. రాజ్ కుమార్. కొణిదల రాజన్న. గనిశెట్టి రాజేశం. గడ్డం నాగరాజ్. గడ్డం మల్లేశం. హరీష్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# బొందిలి సమాజ సంక్షేమంకై కృషి ఎమ్మెల్యే వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రాజపుత్ర బొందిలి జిల్లా సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేట షమ్స్ ఫంక్షన్ హాల్లో వందలాది మంది పాల్గొన్న ఘన సభ నిర్వహించబడింది. ఈ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన బొందిలి వర్గ అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. అచ్చంపేటలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, మహావీర రానాప్రతాప్ సింగ్ విగ్రహావిష్కరణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు మంజూరు చేయించే ప్రయత్నం చేస్తానని భరోసా కల్పించారు.ఎమ్మెల్యే వంశీకృష్ణకు మహిళలు ఘన స్వాగతం పలికారు. చిన్నారులు కోలాటం ఆడుతూ ఎమ్మెల్యేను సభా స్థలికి తీసుకొచ్చిన దృశ్యం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో అఖిల భారత రాజపుత్ర సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పండరీ బాయి, ఆంధ్రప్రదేశ్ బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు రేణుక, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గంగాపురం రాజేందర్, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రజిత మల్లేష్, మండికారి బాలాజీ, రానాప్రతాప్ సింగ్, మన్ను పటేల్, కన్నోజు అశోక్ ప్రసాద్, వెంకటేష్ సింగ్, రాజపుత్ర సత్యనారాయణ సింగ్,శంకర్ సింగ్,మహిళా నాయకులు సంగీతా బాయి,రాంబాయి,సంధ్యాబాయి, దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం..



రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు..ఎల్లారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్‌కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్.ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ ఫంక్షనాల్లో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గయాజుద్దీన్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ లు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని లేవని రక్తదానం పట్ల అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన నీతి న్యాయం ధర్మం సమాజ సేవ అనే సూత్రాలను నిజజీవితంలో పాటించి సన్మార్గంలో నడవాలని అన్నారు సేవా మార్గంతోనే మానవ జీవితానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు.రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గయాజుద్దీన్ మరియు కమిటీ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యకులు ముక్రం, సయ్యద్ మీర్,అజీజ్ రెహమాన్,అహ్మద్ పాషా,కమిటీ సభ్యులు,ముస్లిం యువత పాల్గొనడం జరిగింది.



# నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన.మోహన్ రెడ్డి

మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ మోహన్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మోహన్ రెడ్డి తో పాటు జన్మదిన వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చౌటుప్పల్ మండల కొయ్యలగూడెం గ్రామ జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాల 1979-1980 బ్యాచుకు చెందిన విద్యార్థులు 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు పూర్వ విద్యార్థులందరూ కలిసి చాలా సంతోషంగా కుటుంబ సభ్యులతో కలిసి కలుసుకోవడం జరిగినది. పూర్వ విద్యార్థుల అందరి వయస్సు 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కలుసుకోవడం అందరు బాగోగులు తెలుసుకోవడం చాలా సంతోషంగా ఒకరినొకరు పలకరించుకొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఏ జైపాల్ రెడ్డి ముత్యం రెడ్డి సీఎచ్ భాస్కర్ ఎస్ సురేందర్, గోవర్ధన్ ,బిక్షపతి,శ్రీనివాస్ రెడ్డి,స్వరూప,అనసూయ,జంగా చారి భూపాల్ రెడ్డి,భగవంత్ రెడ్డి,సత్తిరెడ్డి,దాచెపల్లి రాజేశ్వర్ గోపాల్,బొమ్మిడి సత్తి రెడ్డి,రాములు,పి బుచ్చి రెడ్డి,మధుసూదనా చారి,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 14: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రమైన మహమ్మద్ ప్రవర్తక జన్మదిన సందర్భంగా శివంపేట గూడూరు గ్రామాల్లోని మహమ్మద్ ప్రవర్తక జన్మదిన సందర్భంగా గూడూరు గ్రామంలో ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అదేవిధంగా మండల కేంద్రమైన శివంపేట లో ఉన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో భారీగా పచ్చ జెండాలు. ప్రదర్శిస్తూ మహమ్మద్ ప్రవక్తగా జన్మదినం సందర్భంగా శివంపేట మండల కేంద్రమైన చుట్టుపక్క గ్రామంలో ఉన్న ముస్లిం సోదరులు భారీగా ర్యాలీ నిర్వహించారు.. ఈ పర్వదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆయా గ్రామాల నుండి వచ్చిన ముస్లిం సోదరులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులది కీలకపాత్ర





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర : సమాజాభివృద్ధిలో జర్నలిస్టులది కీలక పాత్ర అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పివిఆర్ కళ్యాణ మండపంలో మధిర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటికి పరిష్కారం చూపడంలో జర్నలిస్టుల ది కీలక పాత్ర అని వారి సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు విలువలతో కూడిన వార్తలను ప్రజలకు అందించినప్పుడే విశ్వసనీయత పెరుగుతుందన్నారు. మల్లు భట్టి విక్రమార్క గెలుపుకు మధిర నియోజకవర్గ జర్నలిస్టులు తనకు ఎంతో సహకరించారని వారి సహకారాన్ని ఎప్పుడూ మరవమన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ కు జర్నలిస్టులకు వ్యక్తిగతంగా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంమధిర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా మక్కెన నాగేశ్వరరావు అధ్యక్షులుగా పాగి బాలస్వామి కార్యదర్శిగా చేకూరి వినోద్ కోశాధికారిగా పల్లపోతు ప్రసాదరావు కార్యవర్గ సభ్యులు ప్రమాణ శ్రీకరం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టిడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర సిటీ కేబుల్ నిర్వాహకులు తుళ్లూరు శ్రీనివాసరావు బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, శ్రీకృష్ణ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి సునీల్ మాదిగ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పిఆర్టియు నాయకులు ఆర్ రంగారావు ఆర్ బ్రహ్మారెడ్డి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.



## చల్లా నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శివసేనారెడ్డి

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన అధ్యక్షులు జాకిడి చరణ్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో... తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన అధ్యక్షులు జాకిడి చరణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మరియు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ఈ యొక్క జన్మదిన వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## పోత్కపల్లి పోలీస్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ గణపతి అవార్డ్స్ ప్రదానం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం లో సదాశయ ఫౌండేషన్, పోత్కపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గ్రీన్ గణపతి అవార్డ్స్ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్స్‌తో పాటు ఎస్ఐ దీకొండ రమేష్ ప్రధాన అతిథిగా హాజరై, మండలంలోని 22 గ్రామాలకు గ్రీన్ గణపతి అవార్డ్స్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ,, యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి. తల్లిదండ్రుల మాటలు విని సమాజ హిత కార్యక్రమాలలో పాల్గొనాలి. భక్తి భావనతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ప్రతి గ్రామ గణపతి మండపాల ఇన్‌చార్జీలకు అవార్డులు అందజేశారు. ప్రత్యేకంగా ఓదెల మండలంలోని హనుమాన్ నగర్ వినాయక మండపం ను ఉత్తమ గణపతిగా ప్రకటించారు.మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ,, పర్యావరణహిత మట్టి గణపతులను వాడుతూ ప్రకృతిని కాపాడుకుందాం. గణపతి ఉత్సవాలు భక్తి భావనతో పాటు పర్యావరణానికి మేలుచేసేలా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డా. మేర్గు భీష్మాచారి, కొండ్ర వేణు, క్యాతం మల్లేశం, మెరుగు సారంగం, ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు, అల్లం సతీష్, మేర్గు నాగరాజు, బైరి సాయినాథ్, క్యాతం విజయసారధి, శాతాల కుమార్, ధాత రాకేష్ తదితరులు పాల్గొన్నారు.వీరందరిని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ,, ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ఒక శుభసూచిక. భక్తి, సేవ, సమాజ హితం కలిసిన గణపతి ఉత్సవాలు ప్రతి గ్రామానికీ ఆదర్శం కావాలి అని తెలిపారు.



## స్కేటింగ్ తో ఏకాగ్రత పెరుగుతుంది: కెఎల్ఆర్

చిన్నారులకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యం రంగారెడ్డి- హైదరాబాద్ జిల్లాల స్కేటింగ్ పోటీలు ప్రారంభం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ క్యాంపు ఆఫీస్ ఆవరణలో కేఎల్ఆర్ మాట్లాడుతూ....చిన్నారుల శరీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చదువుతోపాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు.హైదరాబాద్ %-% రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. ఏజ్ 6 %-% అండర్ 18 విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు.ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## బతుకమ్మ పండుగ లోపు సీసీ రోడ్ల నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 14 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండలం, ఎల్లాయిగూడెం గ్రామం మాధవనగర్ కాలనీ వాసులు, నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డిని కలిసి కాలనీ లో సీసీ రోడ్లు లేక ఇబ్బంది పాలవుతున్నామని వేడుకోగా ,దొంతి మాధవరెడ్డి వెంటనే స్పందించి వచ్చే బతుకమ్మ ల పండుగ లోపు రోడ్లు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మాధవనగర్ కాలనీ మహిళలు , పెద్దలు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ క్లస్టర్ ఇంచార్జి కేతిడి వీరారెడ్డి,వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దళిత రత్న పోతరాజు, నర్సయ్య, ఎల్లాయిగూడెం గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మగ్గిడి సాంబయ్య, గ్రామ కార్యదర్శి టేకుల సాయి బాబు, దాసరి సాంబయ్య, గడికొప్పుల సాంబయ్య ,దాసరి రాజు ,కాలేపాక ఎల్లస్వామి రూపిక, సుమన్ ,సింగారపు బాబు ,మాధవనగర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కొండారెడ్డిపల్లి చిన్నరేవల్లి రోడ్డుపై ప్రజల ఆవేదన

సొంత ఖర్చుతో రహదారి మరమ్మత్తులు చేసిన కాంగ్రెస్ నాయకుడురైతులు, వాహదారుల ఇబ్బందులు కొనసాగుతున్నాయికేశంపేట, సెప్టెంబర్ 14(ప్రజా గొంతుక)మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామం నుండి చిన్నరేవల్లి వెళ్లే రహదారి పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది. ఇటీవలి వర్షాల కారణంగా రహదారిపై ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. దాంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.రైతుల పరిస్థితి కంటికి రెప్పలా భావించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు త్రిప్పిశెట్టి సుదర్శన్ స్వయంగా ముందుకు వచ్చి తన సొంత నిధులతో మట్టిని వేసి రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. ఆయన వెంట డీలర్ శ్రీను, నిరంజన్, శ్రీను, గ్రామ రైతులు ఉన్నారు.రైతులు, ప్రజలు మాట్లాడుతూ తాత్కాలికంగా మట్టి వేయడం వల్ల కొంత ఉపశమనం లభించినా, రహదారి పూర్తిగా మళ్లీ వేయకపోతే ఇబ్బందులు తొలగవు. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని హర్షం వ్యక్తం చేశారు.




## తాత వరల్డ్ లీడర్.. మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్..!

నారా దేవాన్ష్‌కు లండన్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు ప్రజా గొంతుక,:అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి మనవడు, మంత్రి నారా లోకేశ్ కుమారుడు నారా దేవాన్ష్ అరుదైన ఘనత సాధించాడు. తాతకు తగ్గ మనవడిగా ప్రపంచస్థాయి రికార్డు నమోదు చేశాడు. ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్ అవార్డును లభించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో దేవాన్ష్ పేరు నిలిచింది. లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా దేవాన్ష్ అవార్డును స్వీకరించాడు. ఈ వేడుకకు మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి హాజరయ్యారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. తన కుమారుడు సాధించిన ఈ విజయంతో తండ్రిగా పుత్రోత్సాహం పొందుతున్నానని తెలిపారు. ఇది కుటుంబానికే కాకుండా రాష్ట్రానికీ గర్వకారణమని వ్యాఖ్యానించారు. టీడీపీ శ్రేణులు కూడా సంబరాలు చేసుకుంటూ.. "చంద్రబాబు వరల్డ్ లీడర్.. ఆయన మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్" అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నాయి.గతేడాది డిసెంబర్‌లోనే దేవాన్ష్ చదరంగంలో 175 క్లిష్టమైన చెక్‌మేట్ పజిల్స్‌ను కేవలం 11 నిమిషాల 59 సెకన్లలో పరిష్కరించి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు లండన్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో అధికారికంగా వరల్డ్ రికార్డు హెూల్డర్‌గా గుర్తింపు పొందాడు.



## నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన.. చాకలి యాదయ్య

మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మరియు మాణిక్యము కూడా గ్రామ శాఖ అధ్యక్షులు లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. చాకలి యాదయ్యతో పాటు జన్మదిన వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం15 సెప్టెంబర్2025

## పాము కాటుకు గురైన సోషల్ మీడియా కార్యకర్తను
# పరామర్శించిన కంది కృష్ణ చైతన్య.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 14 సెప్టెంబర్ 2025. పెద్ది సుదర్శన్ రెడ్డి వీరాభిమాని ,సోషల్ మీడియా కార్యకర్త చెరుకు లెనిన్ పాము కాటు కి గురై చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న, చెన్నారావుపేట మండల అధికార ప్రతినిధి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి , బాధితుని కలిసి పరామర్శించి మనో ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతుల రాజు, ఉప్పల రాజు, సింగిరెడ్డి అనిల్ మండల రాకేష్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 14 సెప్టెంబర్ 2025. నూతన రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను , ఆదివారం రోజు ( 14 సెప్టెంబర్ 2025) న మండల కేంద్రం నెంబర్ 1 కాలనీ లో , రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించారు. చెన్నారావుపేట మండల కేంద్రం నెంబర్ 1 కాలనీలో రేషన్ కార్డులు మంజూరు చేశారని , పంపిణి సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ , కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి రుణపడి ఉంటామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీన్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందని, మాయ మాటలు చెప్పి మోసం చేసిందని , కొత్త రేషన్ కార్డులు జారీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు రావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని , కార్డులకు కుటుంబ సభ్యులను కొత్తగా జత చేసి మంజూరి ఇచ్చారని, త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కూడా వస్తాయని, మహిళలకు 2500 రూపాయలు, కొత్త పెన్షన్లు కూడా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల పెల్లి అనూష, పసునూరి మమత,మీస మానస, చింత సునీత, అనుముల ఆగమ్మ, చిలుక సుమ, ఈసంపెల్లి సౌందర్య, కన్నం పూజిత, సాధు శిరీష, బొమ్మ కంటిస్వప్న, కూస కల్యాణి, వేల్పుల దీవెన, కన్నం రమాదేవి, సాధు శిరీష, బొల్లెపల్లి భవాని, జంగిలి మౌనిక,ఇసంపల్లి ఐలయ్య, జంగిలి సంపత్, ఆకులపల్లి సుదర్శన్, ఆకులపల్లి సురేష్, తుమ్మలపల్లి సువర్ణ, తుమ్మలపల్లి సురేష్, చిలక రాజు, చిలుకనరసయ్య, కేశపాక మైసయ్య, జంగిలి భాస్కర్ శాతాల వెంకటస్వామి కట్టాల శివ తదితరులు పాల్గొన్నారు.

## కస్పరాజు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఆర్,
# దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 14) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కస్పరాజు రమేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, టైగర్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఆర్డీఆర్ 40 ఏళ్లు గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ జనహృదయనేతగా చిరస్థాయిగా కార్యకర్తల గుండెల్లో నిలిచారని అన్నారు. 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉండే నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా నాయకులు షేక్ రసూల్, నిమ్మనగోటి జానయ్య, పోలేపాక సతీష్, భూక్య మహేష్, సోమ్లా, గడ్డం వేణు, రాజు, సాయి, రవి, వివేక్, రాజేష్, సఫావత్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# షబ్బీర్ ఆలీ ఫౌండేషన్ ద్వారా మృతిరాలి
# కుటుంబంకు ఆర్థిక సహాయం.



కామారెడ్డి /మాచారెడ్డి. ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి కరుణాకర్ 14/09/2025ఎల్లంపేట గ్రామం వెనుక తండా జీపీ కి చెందిన లిఅజ్మీరా లింబా లి 9రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది ,"షబ్బీర్ అలీ ఫౌండేషన్ "ఆధ్వర్యం లో ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ఈకార్యక్రమాలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచారా కార్యదర్శి కెలోత్ స్వామి నాయక్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూక్యా రాజు రాథోడ్ బోడగుట్ట గ్రామా కమిటీ అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ అజ్మీరా సంతోష్ నాయక్ బలరాం గ్రామా పెద్దలు పాల్గోనడం జరిగింది వారికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని ఇంకా రాబోవు రోజులో 42% బీసీ రిజర్వేషన్ల అమలు జరుగుతుందని అని అన్నారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది కొత్త రేషన్ కార్డు గృహాలక్ష్మి పథకాలు కరెంటు ఫ్రీ ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల అందించడం జరిగిందని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో లోపు మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళ కి 2500 రూపాయలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు మరియు ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుంది




# ఓదెల యువకవికి విశ్వకర్మ జాతీయ పురస్కారం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం 2025 పురస్కార ప్రధానోత్సవంలో, పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువకవి, చిత్రకారుడు బ్రాహ్మండ్లపల్లి రవీంద్రచారి ప్రతిష్ఠాత్మక విశ్వకర్మ జాతీయ పురస్కారంను అందుకున్నారు. వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన ప్రతిభావంతులను గౌరవించే ఈ వేదికపై, గిన్నిస్ వరల్డ్ గ్రహీత, బతుకమ్మ తల్లి రచయిత డాక్టర్ వంగల శాంతి కృష్ణ చేతుల మీదుగా ఆయన పురస్కారం స్వీకరించారు. ఈ వేడుకకు అధ్యక్షత వహించిన బ్రహ్మశ్రీ పోలోజు ట్రస్ట్ చైర్మన్ రాజ్‌కుమార్, ప్రధాన అతిథిగా వీరధర్మేంద్ర స్వామి పాల్గొని సత్కార వేడుకను మరింత వైభవంగా తీర్చిదిద్దారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుండి వచ్చిన 200 మందికి పైగా కళాకారులు, సాహితీవేత్తలు, సేవాసంస్థ ప్రతినిధులు పురస్కారాలు అందుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో అద్దంకి నాగరాజు, పొడిచెట్టి విష్ణువర్ధన్, బాణాల రాజు తదితరులు హాజరయ్యారు. అనంతరం అయోధ్య రామాలయంలో బాలరామునికి పాదుకలు చేసిన ఖ్యాతి గాంచిన జాతీయ శిల్పి పిట్లంపల్లి రామలింగేశ్వర ఆచార్యులు ప్రత్యేక అతిథిగా విచ్చేసి పురస్కారం అందుకోవడం ఈ వేడుకలో మరింత ఆకర్షణగా నిలిచింది.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి



బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ముట్టడికి శివకుమార్ మాదిగ పిలుపు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో జలపల్లి మున్సిపల్ ఇన్చార్జి ఎంజాల శివకుమార్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జల్పల్లి అధ్యక్షులు దేవేందర్ మాదిగ మాట్లాడుతూ.... వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికుల ఆధ్వర్యంలో పద్మ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాలాపూర్ మండలం ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి జరుగుతుంది కావున జల్ పల్లి మున్సిపల్ గ్రామాల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పెన్షన్ దారులు తప్పనిసరిగా హాజరు కాగలరని సమయాన్ని దృష్టిలో పెట్టుకొని హాజరు కాగలరని కోరుతున్నాము జల్ పల్లి మున్సిపల్ ఇంచార్జ్ య%శీ%జాల శివకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జల్ పల్లి అధ్యక్షులు దేవేందర్ మాదిగ

## కేంద్ర ప్రభుత్వం తీసుకున్న లేబర్ చట్టాలని వెంటనే
# రద్దు చేయాలి.. సల్ల నరసింహా





మేడ్చల్ జిల్లా ప్రజా గొంతుక ప్రతినిధిబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ కార్మిక శాఖ సంఘం అధ్యక్షులు సల్ల నరసింహా ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక శాఖ సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి 4వ జిల్లా సమావేశాలు కమలానగర్ ఈసీఐఎల్ ఏర్పాటు చేయడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భవన నిర్మాణ కార్మిక శాఖ ప్రధాన కార్యదర్శి కొట్టం రాజు, ఏ ఐ సి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగినది. అనంతరం కొట్టం రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 4లేబర్ చట్టాల ద్వారా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి ఈ సమస్యను ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినటువంటి కార్మిక సంఘాలను మళ్లీ పునరుద్ధరించాలని అలాగే కార్మికుల ఔన్నత్యానికి పాటుపడే విధంగా కొత్త చట్టాలు రూపొందించాలని అన్నారు. అనంతరం సల్ల నరసింహ మాట్లాడుతూ భావననిర్మాణ కార్మికశాఖ సభ్యులు అందరు కూడా లేబర్ కార్డు తీసుకోవాలి అలాగే భవన నిర్మాణ కార్మిక శాఖలో పనిచేసేటువంటి కార్మికులందరికీ లేబర్ కార్డు తీసుకునే విధంగా ప్రోత్సహించాలి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేటువంటి పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అలాగే మన కార్మిక సంఘాల ద్వారా అందరికీ అవగాహన కల్పించాలని అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వేణు, ఏ యాదగిరి ,మీనయ్య ప్రవీణ్ కుమార్ చంద్రయ్య ,ప్రశాంత్ ,హరీష్, రాములు తదితరులు పాల్గొనడం జరిగినది

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ అందజేత



కామారెడ్డి/ఎల్లారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన సదాశివనగర్, రాజంపేట్, రామారెడ్డి మరియు తడ్వాయి మండలాల నుంచి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు మొత్తం 53 మందికి రూ. 17,57,500/-లి విలువైన లిలిముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారి నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఎమ్మెల్యే గారు, చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య రంగంలో అండగా నిలబడడం ఎంతో సంతృప్తికరమైన విషయం. ఇప్పటి వరకు అత్యధికంగా సీఎంర్ఫ్ మరియు ఎల్. ఓ. సి. చెక్కులు పంపిణీ చేయడంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్న విషయాన్ని గర్వంగా చెప్పగలగడం ఆనందంగా ఉంది" అని అన్నారు. అలాగే, ప్రభుత్వంచే అందే సహాయం ప్రతి ఒక్కరికి సమర్థంగా అందేలా, ప్రత్యేకంగా నియమించబడిన టీమ్ 24/7 పని చేస్తోంది అని వెల్లడించారు. వైద్య అవసరాలకు ఎవరైనా సాయం కావాలంటే, ఎల్లప్పుడూ తన సహాయం అందుబాటులో ఉంటుంది అని హామీ ఇచ్చారు. "ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సహాయ పథకాలు ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయి. అవసరమైన ప్రతి ఒక్కరికీ సరైన సమయంలో, సరైన విధంగా సహాయం అందించడమే మా బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు భారీగా పాల్గొన్నారు.

# పిఎంపి ఆర్ఎంపి మండల అధ్యక్షుడుగాలక్ష్మీనారాయణఏకగ్రీవం



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలంలోని ఆర్ఎంపి, పిఎంపి ఎన్నికలు జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగా గూడ లక్ష్మీనారాయణ , ప్రధాన కార్యదర్శి గా శాతర్ల రవి, కోశాధికారిగా సూరమళ్ళ సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు గొల్లపల్లి మండలంలోని ఆర్ఎంపి పిఎంపి సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గూడ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శాతర్ల రవి మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గొల్లపల్లి మండల ఆర్ఎంపీ, పిఎంపి మిత్రులకు, ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కోశాధికారి చంద్రశేఖర్ రావు ఎథిక్స్ కమిటీ చైర్మన్ మహేందర్, లీగల్ అడ్వైసర్ శేఖర్, గొల్లపల్లి ఆర్ఎంపి పి.ఎం.పి సభ్యులు పాల్గొన్నారు.



## మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : అందరికీ అండగా నిలిచిన నాయకులు మాజీ మంత్రి ఆర్డీఆర్ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ ఫ్లై ఓవర్ వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఆర్డీఆర్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలిచారన్నారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను, నాయకున్ని గుర్తించి అవకాశాలు కల్పించారన్నారు. అదే విధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్, మార్కెట్ సెక్రటరీ ముకర్రం, లింగమంతుల దేవస్థానం చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, నాయకులు చింతమల్ల రమేష్, నాగుల వాసు, తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ ధర్మపురి నియోజకవర్గంలో ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం రుద్రాపూర్ గ్రామానికి చెందిన దుర్గం జీవన్ దాస్ తండ్రి రాజారాం, వయస్సు 28 సం:లు గల వ్యక్తి నిన్నటి రోజున రాత్రి 9 గంటల సమయాన ధర్మపురి నుండి రాయపట్నం వైపు నడుచుకుంటూ వెళ్లగా వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందగా, మృతుడి అన్న అయిన దుర్గం కొండయ్య పిర్యాదు మేరకు సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగుతుంది.



## అండర్ పాస్ ఎత్తు పెంచే వరకు పనులు నిలుపుదల చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర : అండర్ పాస్ నిర్మాణం ఎత్తు పెంచే వరకు పనులు నిలుపుదల చేయాలని నిధానపురం గ్రామ ప్రజలు ఆదివారం పనులు జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. నాగపూర్ నుండి అమరావతి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో భాగంగా మండల పరిధిలోని నిధానపురం గ్రామం సమీపంలో అండర్ పాస్ నిర్మాణం ఎత్తు తక్కువగా ఉందని, ఎత్తు పెంచాలన్నారు. ఈ రహదారి గుండా మధిర నుండి అంబారుపేట నిధానపురం మోలుగుమాడు ఇనగాలి రామన్నపాలెం తదితర గ్రామాలకు రాకపోకలు కొనసాగుతుంటాయి. వ్యవసాయ పనుల నిమిత్తం వరిగడ్డి లారీలు సుబాబుల లారీలు వరి కోత మిషన్లు భారీ వాహనాలు రాకపోకులకు ఈ అండర్ పాస్ ఎత్తు సరిపోదని, ప్రజలు ఇబ్బందులు గురి కావాల్సి వస్తుంది. ప్రస్తుతం నిర్మిస్తున్న అండర్ పాస్ ఎత్తు 12 నుంచి 15 అడుగుల వరకే ఉంటుందని దీనిని 18 నుంచి 20 అడుగులు ఎత్తు వరకు పెంచాలని రైతులు కోరుతున్నారు. ఎత్తు పెంచే వరకు అండర్ పాస్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని, లేకుంటే అడ్డుకుంటామని ప్రజలు తెలియజేశారు.

## రాజయ్య దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండల కేంద్రంలో రాజకీయ వేడి చెలరేగింది. బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ రాజయ్య దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. రాజయ్య అమరహే కడియం శ్రీహరి జిందాబాద్ అంటూ గళం విప్పారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి అభివృద్ధి పనులు చేస్తున్నారు. అలాంటి నాయకుడిపై ఇష్టం వచ్చినట్లుగా అనుచిత వ్యాఖ్యలు చేయడం అసహ్యం. పార్టీ తరఫున మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని హెచ్చరించారు.తరువాత మండల నాయకులు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై తిరుపతికి ఫిర్యాదు చేశారు. రాజయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, మాజీ ఎంపీటీసీ రొండి రాజు, మాజీ ఎంపీటీసీ వనమాల, కొలిపాక రమేష్, కూనూరు రాజు, బొల్లం సాంబరాజు, పెసరు రమేష్, తోట నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## ఓదెల భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. ఆదివారం కావడంతో ఉదయం నుంచే వేలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాన్ని దర్శించుకోవడానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అర్చనలు, అష్టోత్తర శతనామావళి పారాయణం ఘనంగా నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తిగీతాలతో మార్మోగింది.తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచే కాకుండా కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి ప్రధాన పట్టణాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. మహిళలు సంప్రదాయ బోనాలు సమర్పించి స్వామి–అమ్మవార్లకు తమ కోరికలు తీర్చమని ప్రార్థించారు. పిల్లలు, వృద్ధులు, యువత భక్తి ఉత్సాహంతో పాల్గొనగా, ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.దేవస్థానం కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, కమిటీ సభ్యులుఅధికారులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు, నీరు, ప్రసాదం, వైద్య శిబిరం వంటి ఏర్పాట్లు చేయగా, వాలంటీర్లు సేవలందించారు. భక్తుల నమ్మకం మేరకు ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దివ్య దర్శనం అందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసాదించింది.



## ఘనంగా టైగర్ దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 14) సూర్యాపేట: మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ టైగర్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీనే తన జీవిత ఎజెండాగా కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు. సూర్యాపేట జిల్లాకు ఎస్సారెస్పీ జలాలను తెచ్చిన ఘనత ఆర్డిఆర్ కు దక్కిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను చాటి చెప్పిన వ్యక్తి అని కొనియాడారు. భగవంతుడు ఆయురారోగ్యాలను కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, చింతమల్ల రమేష్, నాగుల వాసు, సాజిద్, ఊటుకూరు దివ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై టాస్క్ ఫోర్స్, పోలీస్ ల సంయుక్తంగా దాడి..




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఈ దాడిలో ఒక విటుడు బాధ్యత మహిళ ఆర్గనైజర్ అయినా ఒక మహిళను అరెస్ట్ చేసిన పోలీసులుబోనకల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదుబోనకల్ మండల పరిధిలోని చిరునోముల గ్రామం లో ఉదయం నిమ్మతోట. మంగమ్మ ఇంట్లో వ్యభిచారం జరుగుతోందని సమాచారం రాగ టాస్క్‌ఫోర్స్, బోనకల్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఈ దాడిలో ఒక విటుడు బాధిత మహిళ ఆర్గనైజర్ ఐనా చిరునోములకు చెందిన మహిళను ను అధుపులోనికి తీసుకోనిపంచనామా చేసి బోనకల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలియజేశారు.

## భూపాలపల్లి జిల్లా మాదిగ శక్తి అధ్యక్షుడిగా పులిగంటి మల్లేష్




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం చిన్న తూండ్ల గ్రామానికి చెందిన పులిగంటి మల్లేష్ ను మాదిగ శక్తి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని మల్లేష్ కు అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ మాదిగలు ఆర్థిక,రాజకీయ,సామాజిక,విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడానికి మాదిగ శక్తి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మన్యవార్ కాన్షీరాంల ఆశయాల సాధనకు మాదిగ శక్తి నిరంతరం కృషి చేయాలని మల్లేష్ కు సూచించారు.తనపై నమ్మకంతో నియామకం చేసిన సురేందర్ సన్నీ కి,తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి రవికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## చాక్ చెరువు కు బుంగ ..



పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు. ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 14// హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చాక్ చెరువుకు కు బుంగ పడడంతో నీరు మొత్తం వృధాగా పోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల వర్షాలకు చెరువులు కుంటలు నిండుకుండల్ల మారడంతో చెరువు కట్టకు బుంగ పడడంతో, గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చిన అధికారులు స్పందించడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ చెరువు కింద ఆయకట్టు సుమారు 300 ఎకరాల వ్యవసాయ, పొలాల ఉన్నాయని రైతులు గ్రామస్తులు తెలిపారు. బుంగ పడి నీరు వృధాగా పోవడం వలన పంటలు ఎలా పండించాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి బుంగను పూడ్చాలని రైతులు షేక్ అలీ, యాటకాని శంకర్, శ్రీనివాస్ గౌడ్,మహమ్మద్ నజీర్., కురుమ ఆమదయ్య, రమేష్. పోచయ్య.సలావుద్దీన్ లు కోరారు.

## శానగొండ గ్రామంలో గౌడ సంఘం ఆర్థిక సహాయం




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని శానగొండ గ్రామానికి చెందిన పెరుమాండ్ల సరోజన ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయగా, వారి కుటుంబానికి గౌడ సంఘం తరపున రూ.5,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు మార్క శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సంఘం సభ్యులు ఎలాంటి కష్టాల్లో ఉన్నా, గౌడ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సంఘం ఒక కుటుంబంలా కలిసికట్టుగా ఉండి సహకారం అందించడం సాంప్రదాయం అని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రంగు రంజిత్ గౌడ్, కార్యదర్శి వేపురి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పులి కొమురయ్య గౌడ్, పుదరి స్వామి గౌడ్, పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం15 సెప్టెంబర్2025



## వేలేరు మండలంలో రాజయ్య దిష్టిబొమ్మ దహనం కాంగ్రెస్ నేతల ఆగ్రహం

ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:స్టేషన్ఘనపూర్ నియోజకవర్గంలో రాజకీయ వేడి మళ్లీ భగ్గుమంది. తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రాజయ్య దిష్టిబొమ్మను దహనం చేశారు. "కమీషన్ల రాజయ్య ఖబర్దార్%ౌ% కడియం శ్రీహరి గారిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే నాలుకలు కోస్తాం" అంటూ మండిపడ్డారు.సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ నిన్నటి రోజున రాజయ్య కడియం శ్రీహరి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఇది అసహ్యం. కడియం శ్రీహరి నా భూతో నా భవిష్యత్ అన్నట్లుగా నియోజకవర్గ అభివృద్ధికి పగలు రాత్రి శ్రమిస్తున్నారు. ప్రతి సారి ఆయన గురించి తలుచుకోకుండా రాజయ్యకు నిద్ర పట్టడం లేదు. ఒకప్పుడు ఢిల్లీ రోడ్లను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీలో చేరుతానని మా నేతల ఇండ్ల చుట్టూ తిరిగింది నువ్వే కదా రాజయ్య అని ప్రశ్నించారు.అలాగే ఆయన ఎద్దేవా చేస్తూ నువ్వు నిజమైన నాయకుడివి అయితే నీకు %దీ=ూ% బీ-ఫార్మ్ ఎందుకు ఇవ్వలేదో కేసిఆర్ని అడుగు. డిప్యూటీ సిఎం పదవి ఎందుకు తీసేసారో అడుగు. వైద్య శాఖ మంత్రిత్వం ఎందుకు లాక్కున్నారో అడుగు. నీ చరిత్ర నియోజకవర్గంలోని ప్రతి గడపకు తెలుసు. ఇకనైనా జాగ్రత్తగా నోరు అదుపులో పెట్టుకో" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేలేరు గ్రామ శాఖ అధ్యక్షుడు కారం శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగుల రణధీర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, గొల్లకృష్ణంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన సంపత్, చింతలతండా గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, కమ్మరిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు జరుపుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం మాలిక్, పిండి భిక్షపతి, బైరి శ్రీనివాస్, ఇంద్ర రెడ్డి, కేదారి, జోడుముంతల రమేష్, అత్తేన గట్టయ్య, బైరి కుమార్, పోతార బోయిన వెంకన్న, శ్రీనివాస్, గజ్జెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు



## తంగడుపల్లి భూత్ కమిటీల ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/చౌట్టుప్పల్ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడుపల్లి కి సంబంధించిన బూత్ కమిటీలు సీనియర్ నాయకుల సమక్షంలో ప్రకటించడం జరిగింది.49 మరియు 54 వ బూత్ అధ్యక్షులుగా కడ్తాలా శ్రీను సిలివేరు సురేష్ ప్రధాన కార్యదర్శులుగా వర్గాల శివ అరిగే లింగస్వామి ని ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ బూత్ కమిటీల అధ్యక్షులు పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బూతులలో గల సమస్యలను మున్సిపల్ శాఖ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరినారు అదేవిధంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య మాట్లాడుతూ బూత్ కమిటీ అధ్యక్షులకు పార్టీ విధివిధానాలను దిశా నిర్దేశం చేసినారు యొక్క కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆలే చిరంజీవి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు కడారి ఐలయ్య తోకల సాయికుమార్ బత్తుల జనార్ధన్ గౌడ్ చికూరి ప్రభాకర్ గుండెబోయిన వేణు తూర్పునూరి లక్ష్మణ్ గౌడ్ నేదునూరి గణేష్ బత్తుల రాజశేఖర్ జట్ట ముత్యాలు కేతరాజు మహేష్ సిలివేరు శ్రీకాంత్ సిలివేరు బ్రహ్మం పి శేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి ఇ. దామోదర్ రెడ్డి బి.గణేష్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు



## నవ్వులే నవ్వులు జోక్స్ రచయితకు,ఘనసన్మానం.

శ్రీశ్రీశ్రీ కాశీ నాయన వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలంశాంతినగర్,నివాసి,ప్రముఖరచయిత(నవ్వులే నవ్వులుపుస్తకం)రచించిన షేక్ అస్లాం షరీఫ్ కు స్ఫూర్తి సేవా సమితి ద్రోణాచలం (డోన్) శ్రీశ్రీశ్రీ కాశీనాయనవృద్ధ,ఆశ్రమంవారుఆదివారంనాడు రచయిత షేక్అస్లాం షరీఫ్,నుశాలువాతోఘనంగాసన్మానంచేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కాశి నాయన ఆశ్రమ నిర్వాహకులుమాట్లాడుతురచయితఅస్లాంరచనలు బాగుంటాయనీ, జోక్స్ బాగా నవ్విస్తాయి నీ, యూట్యూబ్ ద్వారా అందరిని,అలరిస్తున్నాయని,సేవాకార్య క్రమాల ద్వారా అందరివాడుగా మన్ననలు,పొందుతున్నారనిఆశ్రమనిర్వాహకులుఅన్నారు. ఈ కార్యక్రమంలోస్ఫూర్తి సేవాసమితినిర్వాహకులుమధు,ఆశ్రమనిర్వాహకులుతదితరులుపాల్గొన్నారు.



## ". రచయిత కు సన్మానం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్( 14 ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం శాంతినగర్ వాసి ప్రముఖ రచయిత షేక్ అస్లాం షరీఫ్ కు స్ఫూర్తి సేవా సమితి డోన్ వారు నవ్వులే నవ్వులు జోక్స్ పుస్తకం రచించినందుకు డోన్ సమీపంలో జాతీయ రహదారి పై ఉన్న శ్రీ కాశీ నాయన వృద్ధ ఆశ్రమం లో ఆదివారం శాలువా తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లా డుతు" అస్లాం రచనలు బాగుంటాయి అని, జోక్స్ బాగా నవ్విస్తాయి అని, యూట్యూబ్ ద్వారా అందరిని అలరిస్తు న్నారని, సేవా కార్యక్రమముల ద్వారా అందరివాడు గా మన్ననలు పందుతున్నరని అన్నారు. ఈ కార్యక్రమం లో స్ఫూర్తి సేవా సమితి నిర్వాహకులు మధు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొ న్నారు.

## బిజెపి సేవ పక్వాడా అభియాన్ కార్యశాల కార్యక్రమానికి దిశా నిర్దేశం.





ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన, బిజెపి సేవా పక్వాడా పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, పట్టణ కన్వీనర్ ఎగోలపు సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక వైశ్యభవన్ లో సేవా పక్వాడా అభియాన్ కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు సేవ పక్వాడ అభియాన్ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్దేశించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 17న రక్తదాన శిబిరం, 18న ప్రతి బూత్ లో స్వచ్ఛ భారత్, 25న అన్ని బూత్ లలో మొక్కలు నాటడం 2న గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి వంటి కార్యక్రమాలు విజయవంతం చేయాలని సేవా పక్వాడా అభియాన్ కార్యశాల జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ ప్రభారి కడారి అశోక్ రావు , పట్టణ కన్వీనర్ ఎగోలపు సదయ్య గౌడ్ లు కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో సేవ పక్వాడా అభియాన్ పట్టణ కోకన్వీనర్ లు చిట్టవేణి సదయ్య, వల్స సాయికిరణ్, బిజెపి మాజీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు లంక శంకర్, బిజెపి జిల్లా కార్యదర్శి వేగోలపు శ్రీనివాస్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, బూసరపు సంపత్, పల్లె తిరుపతి, ప్రధాన కార్యదర్శులు కందునూరి కుమార్, గుడ్ల వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీగిరి సుధాకర్, కోశాధికారి రామిడి రవీందర్, కార్యదర్శి వేముల శ్రీనివాస్, కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి, కావేటి లచ్చన్న, పోచంపల్లి ఈశ్వర్, బత్తుల చెందు, కోయాల్కర్ నాగరాజు, దేశెట్టి సాయి, అమిరిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు..



## జగిత్యాల జిల్లా టీజీహెచ్ఎంఏ అధ్యక్షునిగా గజ్జెల నరేందర్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టీజీహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున జిల్లా స్థాయిలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో 2025 - 2027 నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా రామాజీపేట జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, కార్యవర్గ సభ్యులుగా కొత్తపేట జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి . వేణుగోపాల్ రావు ఎన్నికయ్యారు.సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాజాభాను చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం లేదని, వెంటనే సర్వీసు రూల్స్ ఫ్రేమ్ చేసి ఉపవిద్యాధికారి, మరియు డైట్ లెక్చరర్ పోస్టులలో ప్రధానోపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్ అవకాశం కల్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులకు వేసవి సెలవులలో బదిలీలు నిర్వహించాలని ఈ కార్యక్రమంలో తీర్మానాలు చేశారు

## జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం:-

ఫీజు రియంబర్స్మెంట్ పై చేతులు ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వంతెలంగాణ విద్యా వ్యవస్థను బ్రష్టుపట్టించిన రేవంత్ రెడ్డి సర్కార్. %దీ=ూం% రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యసోమవారం నుంచి ప్రైవేటు కాలేజీల యాజమాన్యం నిరవధిక బందుకు పిలుపు ఇచ్చిన సందర్భంగా బీఆర్ఎస్వి నుంచి వారికి సంపూర్ణ మద్దతిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య



మాట్లాడుతూ..లి ఫీజు రియంబర్స్మెంట్ విడుదలలో ప్రైవేటు కాలేజీల విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.లి తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.లి సోమవారం నుంచి ప్రైవేటు కాలేజీల యాజమాన్యం నిరవధిక బందుకు పిలుపునివ్వడం రేవంత్ రెడ్డి సర్కార్ కు సిగ్గుచేటు.లి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం.లి ఈ రాష్ట్రంలో ప్రవేట్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు 9000 వేల కోట్ల ఫీజురిమైన్స్మెంట్ బకాయిలు ఉన్నాయి.లి అయితే రెండు సంవత్సరాల క్రితం టోకెన్లు ఇచ్చిన ప్రైవేటు కాలేజీలకు 1200 కోట్లు ఇవ్వలేని దుస్థితి.లి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 22 నెలల నుండి 3500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెట్టడం దుర్మార్గం.లి కాంగ్రెస్ 22 నెలల పాలనలో రాష్ట్రంలో విద్య వ్యవస్థ పూర్తిగా బ్రష్టు పట్టి నాశనం అయిపోయింది, ఫీజు రిమోట్ ఇవ్వకుండా మోసం, గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పురుగుల అన్నము, విద్యార్థులను రోడ్డు బాట పట్టించినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.లి బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ స్కూల్ యజమాన్యం లు తల్లిదండ్రులను పూర్తిగా ఒత్తిడి చేస్తున్నాయి.లి రాష్ట్రంలో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్నారు తక్షణమే వీళ్లకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిఆర్సి తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ్, మహేష్ నటరాజ్ కిరణ్తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గండీడ్ సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం2003-2004 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం రోజున జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాల వేన్నాచెడ్ లో జరుపుకున్నారు విద్యార్థులు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులంతా ఘనంగా సన్మానించడం జరిగింది విద్యార్థులంతా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగాల గురించి మాట్లాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది





## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 14 (ప్రజాగొంతుక) : ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన శ్రీ సాయి కార్తీక్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా .20,74,500/- ఇరవై లక్షల డెబ్బై నాలుగు వేల ఐదు వందల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్భంగా ఆదివారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధ నివాసంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి లబ్దిదారునికి చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, మారబోయిన రాజు యాదవ్, కావూరి అనిల్, చిరుమూర్తి రాజు, అష్రాఫ్, క్రాంతి, అల్లం మహేష్, శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 14)2007-2008బ్యాచ్ విద్యార్థులు ఆదివారం రోజున జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి ఉన్నత పాఠశాల ఘనంగా లో జరుపుకున్నారు విద్యార్థులు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులంతా ఘనంగా సన్మానించడం జరిగింది విద్యార్థులంతా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగాల గురించి మాట్లాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అకాల వర్షానికి కూలిన ఇల్లు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేటమండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో ఇమ్మడి మల్లారెడ్డి ఇల్లు అకాల వర్షానికి కూలిపోయి ఉండడానికి గూడు లేక ఎదుర్కొంటున్న బాధ వర్ణాత్మకంగా ఉంది. వివరాలలో వెళ్ళగా ఇమ్మడి మల్లారెడ్డి వయసు 80 అతనికి కుమారుడు హైదరాబాదులో నివసిస్తున్నాడు, అతని భార్య గత సంవత్సరం అనారోగ్యంతో మరణించగా అతను ఒక్కడే నివాసం ఉంటున్నాడు. అతని కూతురు కుమారుడు సాయి అతని వద్ద కొన్ని రోజులుగా ఉండి బతుకుతెరువు కోసం హైదరాబాదులో ఉంటున్నాడు. ఇంతలో ఈ అకాల వర్షానికి ఉన్న చిన్న ఇల్లు కూలిపోయింది. ఇల్లు కూలిపోయిన విషయం మనుమడు వివరాలు తెలియజేశాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరా

## డివిజన్ అభివృద్ధి మా ప్రధాన ధ్యేయంగా పని చేస్తాం : కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 14 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో రూ. 1 కోటి 40 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులు, స్థానిక కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. స్థానిక ప్రజలు విద్యుత్, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తూ, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించి కృషి చేస్తామన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వారి విమర్శలకు సరైన సమయంలో సమాధానం చెబుతామని... ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు సూచించారు. వర్షపు నీటి ప్రవాహం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని.. శాశ్వత పరిష్కార దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కాలయాపన చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాలుగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరదనీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నీటి ప్రవాహం కోసం చర్యలు తీసుకున్నామన్నారు. చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సైతం వర్షపు నీరు ప్రవహించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించి కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండేందుకు ర్యాంపులు, అరువులు తొలగించాలని సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి నాణ్యతతో చేపట్టాలని స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, కుమార్, విజయ్, ఖాసీం, కొండల్ రావు, శ్రీనివాస్ యాదవ్, వినోద్, కొండయ్య, రాజేష్, అంజయ్య, యాదయ్య, సుభాష్, రమణ, ఆంజనేయులు, సాయి రామ్, వినోద్, డేవిడ్, రాజు, ఆంజనేయులు, సురేష్, కిరణ్, మురళి, కుమారి, కృష్ణవేణి, సురేఖ, లక్ష్మి, స్థానిక బస్తీవాసులు, విద్యుత్ విభాగం సభ్యులు, వాటర్ వర్క్స్ విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీకు యంత్రం కట్టాల్సిందే...?

### ఇందుకోసం ఒకరోజు ముందే పేరు నమోదు



ప్రజా గొంతుక వర్ధన్నపేటఅమాయకుల బలహీనతలు కొందరు దళారులకు కాసులు కురిపిస్తోంది. అంతేకాదు నల్ల కోడి, మేకలు వాళ్లకు ఆహారమవుతున్నాయి. " అట్లనా అయితే నీకు యంత్రం కట్టాల్సిందే. ఎవరో చేతబడి చేసినట్టుంది" అని భయపెడుతూ సదరు దళారి (మంత్ర గడుగా చెలామణి అవుతున్న వ్యక్తి) అమాయకుల నుంచి అందినకాడికి దండుకుంటున్నారు. అంతేకాకుండా నల్ల కోడి, మేక, నిమ్మకాయలు తీసుకుని రావాలంటూ ఆదేశిస్తున్నాడు. దీనితో సదరు బాధితులు దళారి చెప్పినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇదంతా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఓ గ్రామంలో చోటుచేసుకున్న సంఘటన వివరాల్లోకి వెళ్తే... ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా కి వ్యాక్సింగ్ కనిపెట్టం ఎన్నో అద్భుతాలను కనిపెట్టుకున్నాం కానీ కొంతమంది నుంచి మూఢనమ్మకాలు మాత్రం వేరు చేయలేకపోతున్నాను అది ఎక్కడో కాదండి యంత్రాలు తంత్రాలు అనగానే గుర్తుకొచ్చే గ్రామం ఒకరు ఇద్దరు కాదండీ సుమారు ఐదు నుండి పదిమంది ఉంటారని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు అమాయకులైన ప్రజలను టార్గెట్ తీసుకొని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న భూత వైద్యంలు ఆ వైద్యులను కలవాలంటే ఒక్కడే లేదా రెండు రోజుల ముందే బుక్ చేసుకోవాలి యంత్రాలు తంత్రాలు కట్టించుకోవడానికి జనాలు అధిక సంఖ్యలో వస్తున్నారని ఆ గ్రామ వాస్తవ్యులు అంటున్నారు ఇప్పటికైనా ఆ భూత వైద్యులకు సరైన సమాధానం చెప్పి అమాయకులైన ప్రజలను మూఢనమ్మకాల నుండి వేరు చేసి భూతవైద్యులకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారికి గ్రామస్తులు కోరుకుంటున్నారు



## నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 14 (ప్రజాగొంతుక) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రి హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శేరిలింగంపల్లి రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ నివాసానికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చానూతన కమిటీ నియామకం



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 14 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ అధ్యక్షతన, 2025 సెప్టెంబర్ 13వ తేదీన మియాపూర్‌లో ఎస్సీ మోర్చా 108వ డివిజన్ నూతన పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, జిల్లా సెక్రటరీ పారునంది మాణిక్ రావు లతో పాటు సీనియర్ నాయకులు విజేందర్ సింగ్, నాగులు, శ్రీనివాస్, గుండె గణేష్ ముదిరాజ్, ప్రభాకర్, శివారెడ్డి, జయమ్మ, చందు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఏర్పడిన ఎస్సీ మోర్చా డివిజన్ పూర్తిస్థాయి కమిటీ సభ్యులు:సదుల ప్రశాంత్, రాగిణి కృష్ణ కుమార్, పత్తి మహేష్, గొల్లకుంట మహేందర్, పాశ్వాన్ రాహుల్, కళ్లెం భాస్కర్, కడమంచి నరేష్, బావురి సురేష్ కుమార్, సల్ల మచ్చ గిరి, కడమంచి శ్రీను, సల్ల భాష, బావురి పప్పారాం, కొండపల్లి సమ్మయ్య, సిరిపాటి ప్రశాంత్, తూర్పాటి మచ్చ గిరి, మోతే సంపత్, సిరిగిరి కనకరాజు, కడమంచి సోమయ్య, బావురి ప్రేమా రామ్, కళ్లెం ఫకీర్, బావురి నేకారాం, చల్ల ప్రభాస్, కడమంచి రాములు, కడమంచి భాస్కర్, కళ్లెం బాబు, కళ్లెం శివ, కడమంచి కార్తీక్, కడమంచి నాగార్జున, సిరిగిరి రమేష్, కళ్లెం యాదగిరి, పత్తి రవి, కడమంచి మహేష్, చల్ల వీరస్వామి లు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలు,ఎస్సీ వర్గాల అభివృద్ధి, బలమైన నాయకత్వం కోసం కొత్త కమిటీ బృందం కృషి చేస్తుంది అని ఈ సందర్భంగా తెలిపారు.